Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 172 విశాఖపట్నం, 19 ఏప్రిల్ 2024 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## గంగవరం పోర్టు కార్మికులకు జీవీఎల్ విజ్ఞప్తి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గంగవరం పోర్ట్ లిమిటెడ్ (జిపిఎల్) కార్మికుల వారం రోజుల సమ్మె కారణంగా విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌గా ప్రసిద్ధి చెందిన రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌ఐఎన్‌ఎల్)లో తీవ్రమైన కోకింగ్ బొగ్గు కొరతను హైలైట్ చేస్తూ, గంగవరం ఓడరేవులో ఆర్‌ఐఎన్‌ఎల్ దిగుమతి చేసుకున్న కోకింగ్ బొగ్గును స్టీల్ ప్లాంట్ కు తరలించుటకు సహకరించాలని బిజెపి సీనియర్ నాయకుడు జీవీఎల్ నరసింహారావు సమ్మెలో ఉన్న కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

తగినంత కోకింగ్ బొగ్గు లేకపోవడం మరియు కోక్ ఓవెన్లు పనిచేయక పోవడం వల్ల కోక్ ఓవెన్ బ్యాటరీలు మరియు కోక్ ఓవెన్‌లకు కోలుకోలేని శాశ్వత నష్టం వాటిల్లుతుందని, దీని వల్ల కొన్ని నెలల పాటు స్టీల్ ప్లాంట్ కార్యకలాపాలు మూతపడతాయన్న ఆందోళనను ఈ సందర్భంగా జీవీఎల్ నరసింహారావు వీడియో సందేశంలో పేర్కొన్నారు. బ్లాస్ట్ ఫర్నేస్‌ల మాదిరిగా కాకుండా, కోక్ ఓవెన్‌లు అన్ని వేళలా పని చేసేలా ఉండాలని జీవీఎల్ తెలియజేశారు. కోకింగ్ కోల్ సంక్షోభాన్ని నివారించకపోతే, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు రూ.20,000 కోట్ల నష్టం వాటిల్లుతుందని మాజీ ఎంపీ జీవీఎల్ పేర్కొన్నారు.

బొగ్గు తరలింపు ప్రయత్నాలను సమ్మెలో ఉన్న ఉద్యోగులు తీవ్రంగా ప్రతిఘటించడంతో, జీపీఎల్ యాజమాన్యం భయపడి దూరంగా ఉండడంతో పోలీసులు, స్థానిక అధికారుల సహకారంతో గత రాత్రి గంగవరం పోర్టులో 2.5 లక్షల టన్నుల దిగుమతి చేసుకున్న కోకింగ్ బొగ్గును తీసుకురావడానికి ఆర్‌ఐఎన్‌ఎల్ చేసిన ప్రయత్నాలు ఫలించలేదని జీవీఎల్ పేర్కొన్నారు.

ఆర్‌ఐఎన్‌ఎల్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అతుల్ భట్, జిల్లా అధికారులు, కొన్ని ఆర్‌ఐఎన్‌ఎల్ యొక్క కార్మిక సంఘాలు & కార్యనిర్వాహక సంఘాలతో తాను చర్చలు జరుపుతున్నట్లు తెలియజేస్తూ, జీవీఎల్ నరసింహారావు విశాఖపట్నం స్టీల్‌లోని 30,000 మంది ఉద్యోగుల కుటుంబాల జీవనోపాధి ప్రమాదంలో ఉందని, అందుకే కోకింగ్ బొగ్గు సమస్య పరిష్కారానికి త్వరగా ముగింపు పలకాలని కోరారు.

విశాఖ ఉక్కు కర్మాగారం మెరుగైన మార్కెట్ పరిస్థితులు, మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌ల పనితీరుతో మెరుగు పడుతోందని, అయితే కోకింగ్ బొగ్గు సరఫరాలో అంతరాయం కొత్త సంక్షోభాన్ని సృష్టించిందని, ఇది మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లలో రెండింటిని మూసివేయడానికి దారితీసిందని జీవీఎల్ పేర్కొన్నారు.

ఆర్‌ఐఎన్‌ఎల్, గంగవరం ఓడరేవు రెండు రెండు సంస్థల కార్మిక సంఘాల కృషితో సంక్షోభం త్వరలోనే తీరుతుందని జీవీఎల్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఉక్కు కర్మాగారాన్ని మరియు దాని కార్మికుల జీవనోపాధిని కాపాడటానికి గంగవరం పోర్ట్ నుండి ఆర్‌ఐఎన్‌ఎల్‌కి కోకింగ్ బొగ్గు తరలింపు కోసం తమ సమ్మె కొనసాగిస్తూనైనా మానవతా దృక్పథంతో సహకరించాలని గంగవరం పోర్టు (జీపీఎల్) కార్మికుల యూనియన్లకు జీవీఎల్ విజ్ఞప్తి చేశారు.

రాబోయే సంక్షోభాన్ని అధిగమించడానికి మరియు స్టీల్ ప్లాంట్ కార్యకలాపాలను మూసివేయకుండా ఉండటానికి కోకింగ్ బొగ్గు కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు సంబంధించి ఆర్‌ఐఎన్‌ఎల్ యొక్క సిఎండితో కూడా చర్చించినట్లు జీవీఎల్ తెలియచేసారు.

## అమేథి నుండి పారిపోయి కేరళకు వచ్చారు

### : రాహుల్ కేరళలో పోటీపై రాజ్‌నాథ్



**తిరువనంతపురం:** ఒకప్పుడు కాంగ్రెస్ కంచుకోట అయిన అమేఠీలో ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో గాంధీ కుటుంబం నుంచి ఎవరు బరిలో దిగనున్నారో ఇంకా ఆ పార్టీ నిర్ణయించలేదు. దీనిపై స్పందించిన కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ హస్తం పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీపై విమర్శలు గుప్పించారు. అమేఠీ నుంచి పోటీ చేసేందుకు రాహుల్‌కు ధైర్యం లేదంటూ ఎద్దేవా చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కేరళలోని పతనంతిట్టలో భాజపా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొన్న రాజ్‌నాథ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

"2019లో జరిగిన ఎన్నికల్లో అమేఠీ నుంచి పోటీ చేసిన రాహుల్ పరాజయం పాలయ్యారు. అందుకే ఈసారి అక్కడి నుంచి బరిలోకి దిగేందుకు ధైర్యం చేయలేకపోతున్నారు. ఈ ప్రభావంతో ఉత్తరప్రదేశ్ నుంచి కేరళకు కాంగ్రెస్ నేత వలస వచ్చారు. వయనాడ్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాహుల్‌ను మరోసారి తమ ఎంపీగా ఎన్నుకోవద్దని అక్కడి ప్రజలు భావిస్తున్నట్లు విన్నాను" అని రాజ్‌నాథ్ సింగ్ ఎద్దేవా చేశారు.

(మిగతా 2లో)

## గంగవరం సమ్మె కారణంగా ఉక్కులో తీవ్ర బొగ్గు కొరత

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌ఐఎన్‌ఎల్) అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్‌లో కార్మికుల ఆందోళన నుండి ఉత్పన్నమయిన తీవ్ర అంతరాయాల మధ్య, ఆర్‌ఐఎన్‌ఎల్ సురక్షితమైన మరియు నిరంతర కార్యకలాపాలకు అవసరమైన యొక్క కీలకమైన బొగ్గు ముడిసరుకును భద్రపరచడానికి తగిన చర్యలు చేపట్టింది.

ఇటీవల అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్‌లో కార్మికులు చేపట్టిన ఆందోళన బొగ్గు సరఫరాకు పూర్తిగా అంతరాయం కలిగించి, ఆర్‌ఐఎన్‌ఎల్ ఉత్పత్తికి పెను సవాలు విసురుతోంది. అయితే, అడ్డంకులు ఎదురుకొని ఆర్‌ఐఎన్‌ఎల్ యాజమాన్యం అంతరాయాల ప్రభావాన్ని తగ్గించడానికి మరియు కార్యాచరణ కొనసాగింపును కొనసాగించడానికి సమగ్ర వ్యూహాన్ని ప్రారంభించింది. .

ఉక్కు మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థ అయిన రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌ఐఎన్ ఎల్) M/s అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ (ఏజీపీఎల్) లో 12.04.2024 ఉదయం నుండి కార్యకలాపాలు నిలిచిపోవడం వలన క్లిష్టమైన పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఆర్‌ఐఎన్‌ఎల్ దాని ఉత్పత్తి ప్రక్రియలకు కీలకమైన దిగుమతి చేసుకున్న ముడి పదార్థాలు కోకింగ్ బొగ్గు మరియు సున్నపురాయితో కోసం అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ (ఏజీపీఎల్)సేవలపై ఎక్కువగా ఆధారపడుతుంది.

ఏజీపీఎల్ వద్దకు చేరిన 1,50,000 టన్నుల కోకింగ్ కాల్ తో ఉన్న రెండు నౌకలు బెర్తింగ్ సూచనల/పర్మిషన్ కోసం వేచి ఉన్నాయి. ఆర్‌ఐఎన్‌ఎల్ ప్లాంట్‌లో ఉత్పత్తి కొనసాగింపును కొనసాగించడానికి ఈ నౌకల్లోని ముడి పదార్థాలు అత్యవసరం.

నౌకను బెర్త్ చేయడం మరియు సరుకును బదిలీ చేయడంలో ఏదైనా ఆలస్యం జరిగితే, ఆర్‌ఐఎన్‌ఎల్ వద్ద ఉత్పత్తి మరింత ప్రమాదంలో పడేస్తుంది, యూనిట్లు ఆగిపోయే పరిస్థితి ఎదురు అవుతుంది.

పరిస్థితి యొక్క తీవ్ర క్లిష్టత దృష్ట్యా, ఆర్‌ఐఎన్‌ఎల్

(మిగతా 2లో)

## భీమిలిలో అట్టహాసంగా "గంటా" నామినేషన్

### వేలాదిగా తరలివచ్చిన కూటమి కార్యకర్తలు
### భీమిలిలో పండగ వాతావరణం



**భీమునిపట్నం, డివి చలపతిరావు, (విశాఖ సమాచారమ్):** భీమిలి నియోజకవర్గ కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు నామినేషన్ కార్యక్రమం గురువారం ఎంతో అట్టహాసం గా జరిగింది. ముందుగా నియోజకవర్గం లో 62 పంచాయితీలు జీవీఎంసీ 9 డివిజన్లు, ఇతర ప్రాంతాలనుండి తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు స్థానిక బీచ్ రోడ్ వద్ద గంటా శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయం కు చేరుకొన్నారు సాగర తీర హోరు తో పాటు కార్యకర్తల జై గంటా, జై జై గంటా అనే నినాదాలు తో అప్రాంతమంతా మార్మ్రగిపోయింది. కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపారుల తాకిడి తో అప్రాంతం నేల ఈనిందా అనే భావన ప్రస్ఫుటం గా కనబడింద పులివేషాలు, సన్నాయి వాయిద్యాలు, తీన్ మార్, మహిళల కోలాటాలు కేరలియన్ల డప్పు వాయిద్యాలతో భీమిలి లో పండుగ వాతావరణం నెలకొన్నది. విశాఖ నుండి గంటా శ్రీనివాసరావు తన క్యాంపు కార్యాలయం కు చేరుకొన్నారు. అనంతరంఎండ వేడిమిని సైతం లెక్క చేయకుండా ఆయన క్యాంపు కార్యాలయం నుండినాయకులు, కార్యకర్తలు వెంట రాగ భారీ ర్యాలీ తో పెద్ద బజారు, గంట స్థంభం, నూకాలమ్మ గుడి ప్రాంగణం మీదగా స్థానిక ఆర్ డి ఓ కార్యాలయం కు చేరుకొన్నారు.అక్కడ ఆర్ డి ఓ ముహూర్త సమయం సరిగ్గా మధ్యాహ్నం ఒంటి గంట 15 నిమిషాలకు తన నామినేషన్ ను ఆర్ డి ఓ భాస్కరరెడ్డి కి అందజేశారు. నామినేషన్ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ భీమిలి నియోజక వర్గ ఇంచార్జి కోరాడ రాజబాబు, పార్టీ భీమిలి రూరల్ శాఖ అధ్యక్షులు డి ఏ ఎన్ రాజు, జనసేన పార్టీ భీమిలి నియోజక వర్గ ఇంచార్జి డాక్టర్ పంచకర్ల నాగ సందీప్ తదితరులు గంటా శ్రీనివాసరావు వెంట ఉన్నారు. ఇదే సందర్భం లో కూటమి నుండి మరో నామినేషన్ ను గంటా శ్రీనివాసరావు కుమారుడు గంటా రవితేజ ఆర్ డి ఓ భాస్కరరెడ్డి కి అందజేశారు.గంటా శ్రీనివాసరావు ను ప్రతిపాదిస్తు తెలుగుదేశం నుండి డి ఏ ఎన్ రాజు ఒక నామినేషన్, గంటా రవితేజను ప్రతి పాదిస్తూ మొల్లి లక్ష్మణరావు మరో నామినేషన్ వేశారు. దీనితో గురువారం 4 నామినేషన్లు దాఖలు అయ్యాయి.పై కార్యక్రమాల్లో

(మిగతా 2లో)

## తెలుగుదేశం పార్టీలో చేరిన అక్కరమాని కుటుంబం



విఎంఆర్డిఎ మాజీ ఛైర్పర్సన్, భీమిలి మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ అక్కరమాని విజయనిర్మల కుటుంబ సమేతంగా తెలుగుదేశం పార్టీలో చేరారు. గురువారం ఉదయం ఆమె భర్త అక్కరమాని వెంకటరావుతో సహా ఉండవల్లి వెళ్లి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భీమిలి, విశాఖ తూర్పు నియోజక వర్గాల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు మాజీ ఎంపీపీ గోపిరాజు, యువ నాయకుడు నమ్మి రాజు తదితరులు టిడిపిలో చేరారు.


## విశాఖ పార్లమెంటు స్థానానికి 3 నామినేషన్లు దాఖలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గానికి తొలి రోజు ముగ్గురు నామినేషన్లు ధాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి డా.ఎ.మల్లిఖార్జున పేర్కొన్నారు. గురువారం ఉదయం కలెక్టర్ ఛాంబరులో పార్లమెంట్ అభ్యర్థుల నుండి నామినేషన్లను జిల్లా ఎన్నికల అధికారి మరియు పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి స్వీకరించారు. స్వతంత్ర అభ్యర్థిగా వడ్డీ హరి గణేష్ తొలి నామినేషన్ ను రిటర్నింగ్ అధికారికి అందజేయగా, రెండవ నామినేషనును ప్రజాశాంతి పార్టీ నుంచి కె.ఎ.పాల్ తన నామినేషనును పార్లమెంట్ నియోజకర్గ రిటర్నింగ్

(మిగతా 2లో)

మెగా బ్రాహ్మణ వివాహ వేదిక
తెలుగు బ్రాహ్మణ వధూవరుల
వివాహ పరిచయ కార్యక్రమం
విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం
9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003



తేది : 21-04-2024, (ఆదివారం)
సమయం : మధ్యాహ్నం గం. 3.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.
శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు,
హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై,
బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ
నగరాలలో పనిచేస్తున్న సుమారు
500 మంది వధూవరుల వివరములతో...
రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు
జనహిత మ్యాట్రిమోనీ
9393949345, 8074541283
Compli

## భీమిలి నియోజకవర్గం ను ఆదర్శవంతం గా తీర్చిదిద్దడమే తన లక్ష్యం

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి నియోజకవర్గం ను ఆదర్శవంతం గా తీర్చి దిద్దడమే తన లక్ష్యమని తెలుగుదేశం, జనసేన బీజేపీ కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు స్పష్టం చేసారు. గురువారం స్థానిక ఆర్ డి ఓ కార్యాలయం లో నామినేషన్ వేసిన అనంతరం తన క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ గతం లో ఎన్నడూ లేని విధం గా నేడు తన నామినేషన్ కార్యక్రమం ఓ పండుగ వాతావరణంలో జరగడం జీవితం లో మరిచిపోలేనని అన్నారు. భీమిలి నియోజక వర్గ ప్రజల ఆదరణ, అభిమానాలే దీనికి నిదర్శం అని అన్నారు. ఎన్నికలలో పోటీ చేయడం తనకు ఇది 6 వసారి అని 5సార్లు అంతే 1999లో అనకాపల్లి ఎంపి గా, 2004, 2009, 2014, 2019లలో ఎం ఎల్ గా పోటీ చేసి గెలుపొందానన్నారు. ఆయతే భీమిలి నుండి పోటీ చేయడం ఇది రెండవసారి అని ఆయన అన్నారు.ఉమ్మడి ఆంధ్ర నుండి విడిపోయి 2014 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పడినప్పుడు ఇక్కడ రాజధాని లేదు, ఏ రకమైన సౌకర్యాలుగాని సదుపాయాలు గాని లేవని అయితే అప్పటి ముఖ్యమంత్రి నారా 3చంద్రబాబు నాయుడు బస్ లో



తిరుగుతూ పాలన చేసారని గుర్తు చేసారన్నారు. 5 ఏళ్ల కాలం లో ఆయన రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గం లో పెట్టారన్నారు. దురదృష్ట వసాత్తు 2019 లో మాయమాటలతో ప్రజలను నమ్మించి జగన్ ముఖ్యమంత్రి అయ్యారని ఆరోపించారు. ఏ 5 ఏళ్ల కాలం లో రాష్ట్రానికి రాజధాని లేదని పరిశ్రమలు లేవని యువత కు ఉపాధి లేదని ఏ రకం గా చూసినరాష్ట్రం ఎక్కడ అభివృద్ధి జరగలేదని ఆయన ఆరోపించారు. రాష్ట్రం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ పని అయిపోయిందని అది మునిగి పోతున్న నావ వంటిది అని ఆయన అన్నారు. ఈ సారి రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం ఏర్పడడం,భీమిలి నుండి అత్యధిక మెజార్టీ తో గెలుపొందడం ఖాయం అని ఆయన అన్నారు. రాష్ట్రం లోనే భీమిలి అతి పెద్ద నియోజకవర్గం అని విశాఖ జిల్లా లో భీమిలి ది ప్రత్యేక స్థానం అని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత భీమిలి లో అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని, భోగాపురం విమానాశ్రయం ప్రారంభం అయితే భీమిలి ఖ్యాతి పెరుగుతుందని అంటూ భీమిలిలో పరిశ్రమల స్థాపన, ఐటీ అభివృద్ధి, పర్యాటకరంగం గా తీర్చిదిద్దడం, సాటిలైట్ టౌన్ షిప్ ఏర్పాటు చేయడం వంటివి తప్పక చేస్తానని ఆయన స్పష్టం చేసారు. నాలుగున్నర ఏళ్ల కాలం లో పార్టీ భీమిలి నియోజకవర్గ ఇంచార్జి కోరాడ రాజబాబు నియోజక వర్గం లో కార్యకర్తలు చేజారిపోకుండా కాపాడుకొంటూ పార్టీ ని విజయపథం లో నడిపించడం పార్టీ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతకు నిదర్శనం అని అన్నారు.విశాఖ పార్లమెంట్ కూటమి అభ్యర్థి ఎం భరత్ మాట్లాడుతూ విశాఖ పార్లమెంట్ స్థాయి లో 7 నియోజకవర్గాలు ఉన్నాయని అన్ని నియోజకవర్గాలలో ప్రజలు కూటమి అభ్యర్థులకు బ్రహ్మ రధం పడుతున్నారని అన్నారు. టీడీపీ నాయకులపై వైసీపీ ప్రభుత్వం, నాయకులు ఎన్నో దాడులు చేసారని, చివరకు ఆ పార్టీ వారే విసిగి వేసారి పోయారని అన్నారు. నేడు వైసీపీ నుండి టీడీపీ లోకి భారీగా వలసలు కొనసాగడం కూటమికి శుభ సూచకం అన్నారు. కూటమి హయాంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే మరలా విశాఖ భవిష్యత్ మరి శరవేగం గా అభివృద్ధి చెందగలదని అయన విశ్వాసం వ్యక్తం చేసారు.కార్యక్రమం లో పలువురు నాయకులు పాల్గొన్నారు.




శుక్రవారం 19-04-2024
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, వసంత ఋతువు
చైత్రమాసం

| | |
|---|---|
| తిథి | : శు. ఏకాదశి రా. 08.59 |
| నక్షత్రం | : మఖ ఉ. 11.53 |
| వర్జ్యం | : రా. 08.43 ల 10.29 |

## 29 వార్డ్ యువనేత సందీప్ ప్రచారం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈరోజు 29వ వార్డు పరిధిలో గల నియోజకవర్గ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ కుమారుడు సందీప్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

వార్డులోని సూర్య హాస్పిటల్, మహారాణిపేట ప్రాంతంలో ప్రచారం నిర్వహించారు.

స్థానిక నాయకులతో కలిసి ఆయా ప్రాంతాల్లో ప్రజలను నేరుగా కలిసి గాజు గ్లాస్ గుర్తుపై తన తండ్రి వంశీకృష్ణకి, సైకిల్ గుర్తుపై ఎంపీ అభ్యర్థి భరత్‌కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. నియోజకవర్గం లో ప్రతి సమస్యను పరిష్కరిస్తారని వంశీకి ఒక అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో స్థానిక జనసేన, టీడీపీ, బిజెపి నేతలు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

### అమేథి నుండి పారిపోయి కేరళకు వచ్చారు : రాహుల్ కేరళలో పోటీపై రాజ్‌నాథ్

భారత్‌లో ఎన్నో కొత్త అంతరిక్ష ప్రయోగాలు, ఇతర ప్రాజెక్టులను ఎప్పటికప్పుడు ప్రయోగిస్తున్నా.. హస్తం పార్టీ తమ యువనేత 'రాహుల్‌యాన్'ను గత 20 ఏళ్లుగా లాంచ్ చేయలేకపోతోంది అంటూ రాజ్‌నాథ్ సింగ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మరోవైపు అమేఠీ నుంచి రాహుల్ గాంధీ పోటీపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. ఆ స్థానం నుంచి రాహుల్ పోటీ చేయాలని తాను ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. అమేఠీ నుంచి ఆయన ఎందుకు పోటీ చేయలేకపోతున్నారో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఆ స్థానం నుంచి ఎవరు పోటీ చేయాలనే అంశంపై కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటానని రాహుల్ ఇప్పటికే స్పష్టంచేశారు.

### గంగవరం సమ్మె కారణంగా ఉక్కులో తీవ్ర బొగ్గు కొరత

వద్ద సురక్షితమైన మరియు స్థిరమైన కార్యకలాపాలు/ ఉత్పత్తిని నిర్ధారించడానికి మరియు ఇప్పటికే ఏజీపీఎల్‌లో ఉన్న దాదాపు 2.2 లక్షల టన్నుల బొగ్గును తరలించడంలో ఆర్ఐఎన్ఎల్‌కి సహాయం చేయడానికి ఏజీపీఎల్‌లో కార్యకలాపాలను ఆలస్యం చేయకుండా పునరుద్ధరించడానికి ఆర్ఐఎన్ఎల్ జిల్లా పరిపాలన వ్యవస్థ సహాయాన్ని కోరింది.

ఆర్ఐఎన్ఎల్‌కి కోకింగ్ బొగ్గు యొక్క ఆపరేషన్ పునరుద్ధరణ/బదిలీ కోసం ఆర్ఐఎన్ఎల్ యొక్క అభ్యర్థనకు జిల్లా యంత్రాంగం సానుకూలంగా స్పందించింది

ఏజీపీఎల్ వద్ద కొనసాగుతున్న సమ్మెను దృష్టిలో ఉంచుకుని, ఆర్ఐఎన్ఎల్ సురక్షితమైన కార్యకలాపాలను నిర్ధారించడానికి మరియు ప్రత్యామ్నాయ మార్గాలు/పరిష్కారాన్ని కనుగొనడంలో భాగంగా, ఆర్ఐఎన్ఎల్ ఈ క్రింది చర్యలు చేపట్టింది :

1. విశాఖపట్నం పోర్ట్ అథారిటీ యొక్క మద్దతుతో ముడి సరుకు భద్రతను నిర్ధారించడానికి 2 నౌకలను వైజాగ్ పోర్టుకు మళ్లించడం
2. ప్రత్యామ్నాయ ఓడరేవుల నుండి 50,000 టన్నుల బొగ్గు రుణం.( కమోడిటీ లోన్ )
3. 1,50,000 టన్నుల బొగ్గు అత్యవసర సేకరణ కోసం గ్లోబల్ టెండర్

"ముడి పదార్థాల నిరంతరాయ సరఫరా ని ఏర్పాటు చేయడం ఆర్ఐఎన్ఎల్ యొక్క కార్యాచరణ సమగ్రతకు చాలా ముఖ్యమైనది" అని ఆర్ఐఎన్ఎల్ యొక్క సీఎండీ అతుల్ భట్ వ్యాఖ్యానించారు. "అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్‌లో అంతరాయాల సందర్భంగా , మేము ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించడానికి మరియు ముఖ్యమైన అవసరమైన బొగ్గును భద్రపరచడానికి మా ప్రయత్నాలను ముమ్మరం చేసాము అని ఆర్ఐఎన్ఎల్ సిఎండి అతుల్ భట్ తెలిపారు.

ఆచరణీయ పరిష్కారాలను కనుగొనడానికి ఆర్ఐఎన్ఎల్ చేస్తున్న చర్యలు అంకితభావం మరియు సాంకేతిక క్రమశిక్షణ మరియు కార్యాచరణ భద్రత పట్ల ఆర్ఐఎన్ఎల్ యొక్క తిరుగులేని నిబద్ధతకు ఉదాహరణగా నిలుస్తాయి.

"మా కార్యకలాపాలకు బొగ్గు సరఫరా యొక్క కీలకమైన ప్రాముఖ్యతను మేము దృష్టిలో పెట్టుకుని మా(ఆర్ఐఎన్ఎల్) యొక్క క్లిష్టమైన పరికరాల భద్రతను నిర్ధారించడానికి పూర్తిగా కట్టుబడి ఉన్నాము" అని %=×చీూ% యొక్క సీఎండీ శ్రీ అతుల్ భట్ ధృవీకరించారు.

"ఈ సవాలు పరిస్థితిని అధిగమించడానికి, పరిష్కారాల కోసం మా స్థిరమైన అన్వేషణలో ఆర్ఐఎన్ఎల్ యొక్క శ్రామిక శక్తి /సిబ్బంది యొక్కదృఢ సంకల్పం స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయి."

"పై పేర్కొన్న వివిధ చర్యల ద్వారా ఆర్ఐఎన్ఎల్ త్వరగా సాధారణ స్థితికి రావడానికి సిద్ధంగా ఉందని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను అని శ్రీ అతుల్ భట్ తెలిపారు.

ఈ క్లిష్ట పరిస్థితుల మధ్య ఆర్ఐఎన్ఎల్ తన కస్టమర్‌లు, వాటాదారులు మరియు సమాజానికి తన బాధ్యతలను నెరవేర్చాలనే దృఢ సంకల్పంలో స్థిరంగా ఉంది. సంస్థ యొక్క చురుకైన వైఖరి మరియు సహకార స్ఫూర్తి, ప్రతికూల పరిస్థితులలో కూడా శ్రేష్ఠత పట్ల ఆర్ఐఎన్ఎల్ తిరుగులేని నిబద్ధతకు నిదర్శనం.

ఆర్ఐఎన్ఎల్ బొగ్గు సంక్షోభాన్ని పరిష్కరించడంలో తిరుగులేని మార్గదర్శకత్వం మరియు దృఢమైన మద్దతు తెలిపినందుకు కేంద్ర ఉక్కు శాఖా మంత్రి, ఉక్కు మంత్రిత్వ శాఖ అధికారులు, విశాఖపట్నం జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ మరియు విశాఖపట్నం పోలీసులకు అతుల్ భట్, సీఎండీ ఆర్ఐఎన్ఎల్ ప్రఘాడ కృతజ్ఞతలు తెలిపారు.

### భీమిలిలో అట్టహాసంగా "గంటా" నామినేషన్

విశాఖ పార్లమెంట్ కూటమి అభ్యర్థి ఎం భరత్, మాజీ ఎం ఎల్ ఏ కర్రి సీతారాం, సినీ నటులు అశోక్ కుమార్, కోరాడ రాజబాబు, డి ఏ ఎన్ రాజు,2 వ డివిజన్ కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, మొల్లి నర్సింగరావు, బీజేపీ నాయకులు రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

### విశాఖ పార్లమెంటు స్థానానికి 3 నామినేషన్లు దాఖలు

అధికారికి అందజేసారు. మూడవ అభ్యర్థిగా పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున పాలమరశెట్టి సత్యవతి ఒక్కో నామినేషనును దాఖలు చేశారు. జిల్లా రెవిన్యూ అధికారి, ఏఈఆర్ఓ కె.మోహన్ కుమార్ నామినేషన్ల ప్రక్రియ జరిపించారు.

### అవంతి సమక్షం లో వైసీపీ లో చేరికలు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక ఎం ఎల్ ఏ వైఎస్ఆర్ సిపి నియోజకవర్గ అభ్యర్థి అవంతి శ్రీనివాసరావు సమక్షం లో నాయి బ్రాహ్మణ సామాజిక వర్గం కు చెందిన పలువురు గురువారం వైసీపీ తీర్థం 3బుచ్చుకొన్నారు. స్థానికం గా గల అవంతి శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయం లోజరిగిన కార్యక్రమం లో జీవీఎంసీ 98 డివిజన్ కు చెందిన నాయి బ్రాహ్మణులు పార్టీ లో చేరారు. వారికి అవంతి శ్రీనివాసరావు పార్టీ కండువాలు వేసి పార్టీ లోకి సాదరం గా ఆహ్వానించారు. ఏ సందర్భం గా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో భీమిలి నియోజక వర్గం లో వైసీపీ జెండా ఎగిరేలా అవంతి గెలుపే లక్ష్యం పని చేస్తామని అన్నారు. కార్యక్రమం లో పలువురు నాయకులు పాల్గొన్నారు.


శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్




కావల్సిన వారు సంప్రదించండి:
9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్‌ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి. స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179
Compli

# విశాఖ సమాచారమ్

శుక్రవారం 19-04-2024


## రాజనీతి

1. రాజు ఎవరిని నమ్మాలి అనేది కాదు ప్రశ్న! ఎవరిని ఎంతవరకు నమ్మాలి అనేది! అధికారంలో ఉన్న వారు ఎప్పుడూ ఈ విషయంలో చాలా జాగ్రత్త చూపాలి. నమ్మడమూ ప్రమాదమే. నమ్మక పోవడము ప్రమాదమే.

2. నమ్మకం మృత్యువు వంటిదైతే, అపనమ్మకం అప మృత్యువు వంటిది. కనుక ప్రభువైనవాడు సూక్ష్మ బుద్ధితో వ్యవహరిస్తూ ఎదుటివారిని నమ్మినట్లు అగుపిస్తూనే, నమ్మకుండా తన జాగ్రత్తలు తాను తీసుకుంటూ తన కార్యాన్ని చక్కబెట్టుకోవాలి. ఎప్పుడూ ఏమరపాటు పొందకూడదు. రాజు చుట్టూ ఉన్న వాళ్ళకి ఎప్పుడూ ఒకటే తాపత్రయం. రాజుగారి మన్ననను ఒకరికంటే ఒకరు ఎక్కువగా పొందాలని. ఆ తాపత్రయంలో పరస్పరం పోటీ పెంచుకొని రాజుకు మేలు చేయడానికీ సన్నద్ధులే. హాని చేయడానికీ సన్నద్ధులే.

3. రాజా!! దారిని ఒకరు చూపిస్తారే తప్ప పట్టుకొని నడిపించలేరు.

4. మంత్రి అనేవాడెప్పుడూ జ్ఞానవంతుడు కావాలి. నగరాల్లో ఉన్నవారికీ, జనపదాల్లో ఉన్నవారికీ ఆప్తుడిగా ఉండాలి. కార్యజ్ఞుడు కావాలి. ధైర్యం, శౌర్యం ఉండాలి.సుఖదుఃఖాలను సమానంగా చూసే ధీరత్వం ఉండాలి. చెమటనే నెత్తుటిగా భావించి కష్టించే స్వభావం ఉండాలి పరిశుద్ధమైన మనసు ఉండాలి. క్రూరత్వం ఏమాత్రం పనికిరాదు. తన వారిలోపాలను, రంధ్రాలను మాటవేసి,ఎదుటివారిలోపాలను మరింత పెద్దవి చేసి, చిక్కుపెట్టే నైపుణ్యం ఉండాలి. ప్రభువు కోపగించి దూషిస్తే కుంగిపోకూడదు. సంతోషించి కౌగిలిస్తే పొంగిపోకూడదు. ప్రశాంతంగా నడుచుకోవాలి. అన్నిటికీ మించి విశాల బుద్ధి కావాలి. అలాంటి వాడే సరైన మంత్రి.మంత్రుల పట్ల ఎప్పుడు మృదుమధుర రీతిలో వ్యవహరించి, ప్రజలను చిరునవ్వుతో ఆదరించే వాడే సరైన రాజు.

5. ధనసిద్ధి కంటే గొప్పది ధర్మసిద్ధి.ధర్మసిద్ధి వల్ల ఇతరమైనవన్నీ సిద్ధిస్తాయి. శాశ్వత కీర్తి చేకూరుతుంది. ధనం కోసం ధర్మాన్ని నిర్లక్ష్యం చేస్తే ధనం చెడడం ఒకటే కాదు. తప్పించుకోలేనంత అపకీర్తి కలుగుతుంది.అన్ని విధాల్లోనూ అధోగతి ఏర్పడుతుంది.కనుక నిరంతర ధర్మ రక్షణం రాజుకు ముఖ్య కర్తవ్యం. అందుకుగాను సామ, దాన,భేద దండోపాయాలను నేర్పుగా ప్రయోగిస్తూ,పగవాళ్ళను అణచివేస్తుండాలి తన బిడ్డలనైనా నమ్మి నమ్మనట్లుంటూ నైపుణ్యంతో మెలగాలి.

6. ఒక మంచి మార్గాన్ని ఎంచుకోవడం కాదు గొప్ప. ఆ మార్గంలో నడుస్తున్నప్పుడు అసూయపరులు కలిగించే ఆకర్షణలకు చలించకుండా దృఢ చిత్తంతో ఉండడం గొప్ప.

7. రాజైనవాడి చుట్టూ నిత్యం నిజం,అబద్ధం రెండూ కలగలిసి ఉంటాయి.

8. బుద్ధిమంతుని చూసి దుర్బుద్ధిపరులు,ఎక్కువ వాళ్లను చూసి తక్కువ వాళ్ళు, అందగాళ్ళని చూసి వికారులు అసూయ పడటం సామాన్య సత్యమే కదా.

9. తెలిసి అయినా, తెలియక అయినా ఒకరిని భంగపెట్టాక భంగపడ్డ వారిని మళ్లీ శ్రీమంతులెప్పుడూ తమ వద్దకు తిరిగి చేర్చుకోకూడదు. అందు చేత మేలెన్నటికీ కలుగదు. ఇది లోకనీతి.

10. కుటిలుల మాటలను నమ్మకుండా, మంచి వారిని పెద్దవారిని, రాజేస్వయంగా స్వబుద్ధితో గ్రహించాలి. లేకుంటే ధర్మహాని ఏర్పడుతుంది.

11. బలవంతుడైన శత్రువు మీదికి వచ్చినప్పుడు వినమ్రతతో తిరిగితే ఏ ఆపద రాదు.

12. మాటలతో కానీ, నడతతో కానీ, ఏ రూపంతోనూ ఎవరికీ ద్రోహం తలంచకుండా ఉండడమే శీలం. సదా ఇతరుల మేలు కోరడం, ఇతరుల ప్రశంసకు పాత్రమయ్యే నడవడి, ఎదుటి వాళ్లకు మంచిని బోధించగలిగే శక్తి, ఇవి శీలానికి అంగాలు.

13. బలవంతులైన వాళ్లతో భయం కొద్ది సంధి చేసుకున్నప్పటికీ పూర్తిగా నమ్మడం న్యాయం కాదంటారు పెద్దలు.

14. ఏ ప్రయత్నం అయినా సరైన సమయంలోనే చేయాలి.

15. మేలు చేసే మిత్రుని పొందాలంటే ఎంతో అదృష్టం ఉండాలి. అలాంటి స్నేహితుడు దొరికాక అతనితోపాటు తింటూ, అతని మంచితనాన్ని ,సుఖంగా అనుభవించాలి.కానీ కలవకుండా దూరంగా ఉండటం నీతి కాదంటారు.

16. బలవంతుడైన శత్రువు వద్దకు ఏదైనా ప్రయోజనం కొద్దీ వెళ్లినప్పటికీ, అది కాగానే దూరంగా తొలగిపోవాలని, అంతకు మించిన నమ్మితే అపాయం తప్పదనీ.

17. ఒక మారు నెయ్యం చెడిన తర్వాత,తియ్యటి మాటల వల్ల పగను మరిచిపోతే ప్రాణమైనా పోతుంది, కీడైనా కలుగుతుంది,కయ్యమైనా సంభవిస్తుంది.ఈ మూడింటిలో ఏదో ఒకటి తప్పదు.

18. చల్లని సముద్రంలో ఉండి రాజుకునే బడబాగ్నిలా, చల్లని మాటల్లో కోపం కూడా దాగి ఉండి ఒక్కసారిగా పెల్లుబుకుతుంది.

19. మిత్రుడు,వెండి, బంగారం, బుద్ధి అనే నాలుగింటిలో ఏది ఉన్నా దరిద్రం తీరుతుందని బృహస్పతి చెప్పాడు.వీటిలో మిత్రుడు మిగిలిన వాటికంటే గొప్ప.

20. స్నేహితుడు ఇహపర శుభాలను కలిగిస్తాడు. స్నేహితుడు, ధనం అనే రెండింటిలో స్నేహితుడే గొప్ప. ఉత్తమ స్థాయికి చెంది,ఉత్తమ గుణాలతో స్నేహశీలం కలిగిన మిత్రునితో ఎప్పటికీ మంచి పొత్తు పాటించాలి. ఏ కారణంతోను, వారి మనసును బాధ పెట్టకూడదు.

21. ఇతరులు ఏమేమి చేస్తే తన మనసుకు బాధ కలుగుతుందో, వాటిని ఇతరుల పట్ల తాను చేయకపోవడమే ధర్మాలన్నింటిలోకి ఉత్తమ ధర్మం.

22.సర్వకాల సర్వావస్థల్లోనూ, తమకు ఉపకారం చేసిన వారిని వదిలిపెట్టకుండా, వారి మేలు కోరుకునే వాడే నిజమైన మనిషి.


**VASTU HOUSING FINANCE** — వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

యూనిట్ 203 & 204, 2వ అంతస్తు, "A" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సెవ్రి (పశ్చిమ), ముంబై 400015. మహారాష్ట్ర. CIN నంబర్: U65922MH2005PLC272501

**డిమాండ్ నోటీస్ అండర్ సెక్షన్ 13(2) ఆఫ్ సెక్యూరిటేషన్ యాక్ట్ ఆఫ్ 2002**

ఇందుమూలంగా, వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ దాని ప్రధాన కార్యాలయం ముంబై ద్వారా, కింది రుణగ్రహీతలు / హామీదారులకు నోటీసు జారీ చేసింది. తనఖాదారులు VHFCL నుండి పొందిన క్రెడిట్ సౌకర్యాల యొక్క అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ చేసారు మరియు తనఖా పెట్టిన ఆస్తులు నాన్ పెర్ఫార్మింగ్ అసెట్స్‌గా మారాయని అన్నారు. సెక్యూరిటైజేషన్ మరియు సెక్షన్ 13(2) ప్రకారం వారికి నోటీసులు జారీ చేయబడ్డాయి. ఫైనాన్షియల్ ఆస్తుల పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 ప్రకారం వారు చివరిగా తెలిసిన చిరునామాలకు నోటీసులు పంపినా అందించబడకుండా నోటీసులు తిరిగి వచ్చిన కారణంగా వారికి పబ్లిక్ నోటీసు ద్వారా తెలియజేయడం జరిగింది.

| రుణగ్రహీత పేరు, సహ రుణగ్రహీత మరియు లోన్ A/c నం. | తేదీ మరియు మొత్తం సెక్షన్ కింద నోటీసును డిమాండ్ చేయండి. 13(2) | తనఖా యొక్క ఆస్తి వివరణ |
| --- | --- | --- |
| విజయబాబు రౌతుల (దరఖాస్తుదారు), రాజేశ్వరి రౌతుల (సహ దరఖాస్తుదారు ఎల్‌ఏ00000000032998), సోఫీ ఫిలిప్ రౌతుల (సహ దరఖాస్తుదారు, ఈశ్వరరావు) రౌతుల (సహ దరఖాస్తుదారు, సతీష్ రౌతుల (సహ దరఖాస్తుదారు) ఎల్‌ఏ00000000032998 ఎల్‌ఏ00000000064844 | 16-మార్చి-24 తేదీ నాటి ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు దానిపై.. 19-మార్చి-24/ రూ.811482/- & రూ.210196/- | డో.నెం. 4-23-4, సర్వే నెంబరు 36 పార్ట్, కాగితల వారి వీధి, హెచ్/ఓ పెదవాల్తేరు, చినవాల్తేరు గ్రామం, జీవీఎంసీ, విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం (అర్బన్), ఆంధ్రప్రదేశ్, 530017., మొత్తం స్థలం కొలతల ప్రకారం 60.54 చదరపు గజములు లేదా 50.617 చదరపు మీటర్లు డో.నెం. 4-23-4తో సహ. ఉత్తరం- దల్లిపైడితల్లి యొక్క తాటాకు ఇల్లు, దక్షిణం- కె.వెంకటరెడ్డి ఇల్లు తరువాత గల ఆరు అడుగుల రస్తా, తూర్పు- పెదంతియ కొండారెడ్డి ఇల్లు, పడమర- సిమ్మెంట్ రోడ్డు. |

ప్రత్యామ్నాయ సర్వీస్ ఆఫ్ నోటీసు ద్వారా చర్యలు తీసుకుంటున్నారు. పై రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (ఎప్పుడైనా వర్తించేచో) ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజులలోపు బకాయి చెల్లింపులు విఫలమైతే సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం ఈ నోటీసు తేదీకి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

దయచేసి పేర్కొన్న నోటీసు సెక్షన్ 13(13) ప్రకారం రుణగ్రహీతలు/గ్యారంటర్లు/ తనఖా పెట్టిన వారికి తెలియజేయునది ఏమనగా తనఖా పెట్టబడిన ఆస్తిని అమ్మకూడదు/లీజుకి ఇవ్వకూడదు/బదిలీ చేయకూడదు.

తేదీ : 19.04.2024
స్థలం: విశాఖపట్నం

అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్


## నాటు సారా స్థావరాలు పై దాడులు



రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలం లో రావికమతం పోలీస్ స్టేషన్ పరిధిలో ఈరోజు స్థానిక ఎస్ఐ ధనుంజయ నాయుడు కి అందిన కచ్చితమైన సమాచారం తో కసిరెడ్డి పాలెం గ్రామం శివారు ప్రాంతంలో నాటు సారా తయారు అవుతుందని సమాచారం తో తమ సిబ్బంది తో దాడులు నిర్వహించగా నాటు సారా తయారు కి అత్యంత అవసరం అయ్యే సుమారు 900 లీటర్లు బెల్లం పులుపు దొరకటం తో వాటిని ధ్వంసం చేసినట్టు స్థానిక ఎస్ ఐ తెలిపారు.నాటు సారా తయారు చేసిన,అమ్మిన, రవాణా చేసిన కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

## నేడు వైసీపీ అభ్యర్థి కన్నబాబు రాజు నామినేషన్



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): 2024, జూన్ నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థి యువి రమణమూర్తి రాజు (కన్నబాబు) యలమంచిలి నియోజక వర్గ శాసనసభా స్థానానికి నియోజకవర్గ కేంద్రమైన యలమంచిలి తాశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి సమక్షంలో నేడు 11గం.లకు నామినేషన్ వేయనున్నట్లు పార్టీ వర్గాలు గురువారం నాడు ఒక ప్రకటనలో తెలియజేసాయి.ముందుగా యలమంచిలి మండలం మేజర్ పంచాయతీ ఏటికొప్పాక గ్రామంలో బండిమాంబ అమ్మవారిని దర్శించుకుని భారీ ర్యాలీతో యలమంచిలి చేరుకోనున్నారు. ఈ సందర్భంగా నాలుగు మండలాల నుంచి అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, జెడ్పిటిసిలు,ఎంపీపీలు,కౌన్సిలర్లు,సర్పంచ్ లు, ఎంపిటిసిలు,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొనాలని పార్టీ ప్రతినిధులు కోరారు.

## అగ్నిప్రమాదాలపై మహిళలకు అవగాహన



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): జాతీయ అగ్నిమాపక వారోత్సవాలో భాగంగా గురువారం నాడు యలమంచిలి మున్సిపాలిటీలో గల అయోధ్యపురి కొలనీలో ఫైర్ ఆఫీసర్ డి.రాంబాబు ఆ కాలనీ వాసులకు గ్యాస్ అగ్నిప్రమాదాలు,విద్యుత్ మాపక అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంటింట్లో మహిళలు తీసుకోవలసిన జాగ్రత్తలు,ముఖ్యంగా ఎల్ పి జి.గ్యాస్ వాడకాన్ని వివరించారు.పాడైన గ్యాస్ పైప్ ను కాకుండా ఐ ఎస్ ఐ ట్యూబ్ ను మాత్రమే వాడాలన్నారు.వంట గదిలో అదనపు సిలిండర్ ఉంచకూడదని,గ్యాస్ లీకైనట్లు సందేహమొస్తే కరెంట్ స్విచ్స్ ఆన్ ఆఫ్ చేయకూడదన్నారు.ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ సిబ్బంది, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## సుమారు 2 గంటల పాటు ట్రాఫిక్ జామ్







యలమంచిలి, (విశాఖ సమాచారమ్): నియోజకవర్గ కేంద్రమైన యలమంచిలి తాశీల్దార్ కార్యాలయంలో ఎన్డీయే కూటమి జనసేన పార్టీ తరుపున నియోజకవర్గ శాసనసభా స్థానానికి నామినేషన్ వేయడానికి సుందరపు విజయ్ కుమార్ అభిమానులు యలమంచిలితో పాటుగా మునగపాక, అచ్యుతాపురం,రాంబిల్లి మండలాల నుంచి ఆయన అభిమానులు భారీగా కార్లు, ఆటోలు,బైకులపై తరలి రావడంతో తిరుగు ప్రయాణంలో యలమంచిలి-గాజువాక బై పాస్ రోడ్డులో రాంబిల్లి మండలం నారాయణపురం గ్రామం వరకు అధిక సంఖ్యలో వాహనాలు నిలిచిపోవడంతో ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తున్నవారు,అదే సమయంలో వివిధ కంపెనీలకు బి షిఫ్ట్ ఉద్యోగులను తరలించే బస్సులు ఇరుక్కుపోవడంతో ప్రజలు ఎండ వేడి ఎక్కువగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. డీఎస్పీ కె.వి.సత్యనారాయణ ఆదేశాలతో పోలీసులు అక్కడికి చేరుకుని ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

## సిద్ధం సభకు ఏర్పాట్లును అధికారులతో కలిసి ఎమ్మెల్యే ధర్మ శ్రీ పరిశీలన



చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం ఈనెల 20న చోడవరంలో జరగనున్న మేమంతా సిద్ధం.సభ నిర్వహణకు కావలసిన స్థల పరిశీలన చేపట్టారు. చోడవరం టౌన్ వైసీపీ కార్యాలయం పరిధిలో సభా స్థలం ఏర్పాటు చేసేందుకు, అలాగే సభకు వచ్చే వారికి భోజన ఏర్పాట్లు చేసేందుకు చోడవరం మండలం గంధవరం గ్రామంలో మరో స్థలాన్ని బుధవారం లిస్థానిక ఎమ్మెల్యే శ్రీ.కరణం ధర్మశ్రీ గారు ఆధ్వర్యంలో పరిశీలన జరిపారు. ఇందుకు సంబంధించి జిల్లా పోలీసు అధికారులు ఎమ్మెల్యేతో కలిసి సభ స్థలాలను పరిశీలించి చర్చించారు. సభ నిర్వహణకు సభకు వచ్చే జనానికి ఎటువంటి ఇబ్బందులు ఎదురవకుండా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ఈ సందర్భంగా సూచనలు చేశారు కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్. అనకాపల్లి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ పల్లా నర్సింగరావు. మండల పార్టీ అధ్యక్షులు దొడ్డి వెంకటరావు సీనియర్ నాయకులు సరగడం సిమ్మి నాయుడు ఓరిగంటి నెహ్రూ మరియు పలువురు స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి మెలిపాక,యలమంచిలి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చెట్లను తొలగించే ప్రక్రియలో మెలిపాక, తురంగలపాలెం, యాదగిరిపాలెం, జంపపాలెం, చుచుకొండ వ్యవసాయ మోటార్లు, పెద్ద, చిన షేక్ అలీ పాలెం,ప్రేమ సమాజం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, దానితో పాటుగా ఏటికొప్పాక ఫీడర్ లకు సంబంధించి లైన్ నిర్వహణ పనులు, మరమ్మత్తుల నిమిత్తం నేడుఉదయం 10 గం.ల నుంచి మధ్యాహ్నం 12 వరకు, మరలా మధ్యాహ్నం 3 గం.ల నుంచి సాయంత్రం 6 గం. ల వరకు యలమంచిలి మండలంలో ఏటికొప్పాక, కొత్తలి, పేరంటాళ్లపాలెం, ములకలాపల్లి, మన్యంపాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు విద్యుత్ అధికారి ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాజశేఖర్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరా నిలుపుదల చేసే ప్రదేశాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్యాయంగా ఉదయం 6 గం.ల నుండి 10 గం.ల వరకు అలాగే మధ్యాహ్నం 12 గం.ల నుండి 2 గం.ల వరకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు విద్యుత్ సరఫరా చేస్తామన్నారు.ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## దువ్వాడ శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో టెక్కలి నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమావేశం



శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): ఈరోజు శ్రీకాకుళం జిల్లా, టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో టెక్కలి నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ ఎంపీ వైవి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం పార్లమెంట్ అభ్యర్థి పేరాడ తిలక్, ఉత్తరాంధ్ర డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు, శ్రీకాకుళం జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్, పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే పిరియా సిరాజ్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ లీడర్స్ ఆధ్వర్యంలో గడపగడప కార్యక్రమం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈరోజు 20వ వార్డు పెద్ద వాల్తేర్ వైఎస్ఆర్సిపి సీనియర్ లీడర్స్ ఆధ్వర్యంలో గడపగడప కార్యక్రమం జరుగును ఈ కార్యక్రమము అసెంబ్లీ అభ్యర్థి. ఎంవివి సత్యనారాయణ గారు అలాగే పార్లమెంట్ సభ్యులు బొత్స ఝాన్సీ రాణి గారు రెండు ఓట్లు కూడా ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని. అనే నినాదం చేసారు.. ఈ కార్యక్రమంలో 20వ వార్డు ప్రెసిడెంట్ మద్ది పోలిరెడ్డి. బి రమాదేవి. వెంకటేశ్వర స్వామి చైర్పర్సన్ పండరీబాయి. బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

### తెలుగు రాష్ట్రాల్లో నామినేషన్లకు వేళాయె..!

- నాలుగో దశ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల
- నేటి నుంచి ఈనెల 25 వరకు నామినేషన్ల ప్రక్రియ
- ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3వరకు నామినేషన్ల స్వీకరణ
- లోక్‌సభ అభ్యర్థి రూ.25 వేలు, శాసనసభ అభ్యర్థి రూ.10 వేలు ధరావతు చెల్లించాలి
- ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు ఇందులో 50శాతం చెల్లించాలి
- ఏప్రిల్ 26న నామినేషన్ల స్క్రూటినీ
- ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు
- మే 13న పోలింగ్
- జూన్ 4న కౌంటింగ్
- జూన్ 6తో ఎన్నికల కోడ్ ముగింపు



# దోసకాయలు ఎక్కువగా తింటే కిడ్నీలకు మంచిది కాదా



వేసవిలో చాలా మంది దోసకాయలు తింటారు. అదే విధంగా మూమూలు రోజుల్లోనూ వీటిని తింటూనే ఉంటారు. వీటిని తినడం వల్ల దాహం తీరుతుంది. ఆకలిగా అనిపించదు. కడుపులో చల్లగా ఉంటుంది. అందుకే వీటిని చాలా మంది ఇష్టంగా తింటారు.

**డీహైడ్రేషన్..** దోసకాయ గింజలు ఫైబర్‌కి మూలం. మూత్ర విసర్జన లక్షణాలను కలిగి ఉన్న కుకుర్బిటిన్ అనే సమ్మేళనం ఇందులో పుష్కలంగా ఉంటాయి. అయితే దోసకాయలో మూత్ర విసర్జన సమ్మేళన పరిమాణం తక్కువగా ఉంటుంది. కానీ, దోసకాయను ఎక్కువగా తీసుకుంటే అది శరీరంలోని నీటిని అధికంగా బయటకి పంపుతుంది. దీంతో డీహైడ్రేషన్ తలెత్తుతుంది.

**కిడ్నీలకు ప్రాబ్లమ్..** దోసకాయ పొటాషియానికి మంచి మూలం. ఇది రక్తపోటు సమస్యలను తగ్గిస్తుంది. కానీ, ఎక్కువగా తీసుకుంటే హైపర్ కలేమియా వంటి ఆరోగ్య సమస్యలకి కారణమవుతుంది. దీని వల్ల ఉబ్బరం, తిమ్మిరి, గ్యాస్, కిడ్నీల ఆరోగ్యం పాడవ్వడం వంటి సమస్యలకి కారణమవుతుంది.

**ఈ దోసకాయలు అసలే వద్దు..** తాజాగా కట్ చేసిన దోసకాయలు కొన్నిసార్లు చేదుగా కూడా ఉంటాయి. ఎందుకంటే దోసకాయల్లో కుకుర్బిటాసిన్స్, టెట్రాసైక్లిక్ ట్రైటెర్పెనియోయిడ్ వంటి రసాయనాలు ఉండొచ్చు. ఇవి దోసకాయలను చేదుగా మారేలా చేస్తాయి. ఈ డేంజరస్ కెమికల్స్ ఆరోగ్యానికి మంచిది కాదు. ప్రాణాంతకమైన అలర్జీలను కలిగిస్తాయి.

**రక్తనాళాలపై ఒత్తిడి..** దోసకాయల్లో దాదాపు 90 శాతం నీరు ఉంటుంది. ఇది నాళాలలో రక్తం పరిమాణాన్ని పెంచుతుంది. ఇది గుండెకి రక్తాన్ని పంపింగ్ చేసే రక్త నాళాలపై ఒత్తిడిని కలిగిస్తుంది. అధిక ద్రవం తీసుకోవడం నాళాల ఒత్తిడిని పెంచుతుంది. ఎలక్ట్రోలైట్ అసమతుల్యతకి కారణమవుతుంది.

**చివరిగా..** దోసకాయలు మంచివే. కానీ, అవి చేదుగా ఉన్నప్పుడు తినడం, తినాల్సిన వాటి కంటే ఎక్కువ తినడం వల్ల మంచి కంటే ఆరోగ్యానికి నష్టం జరుగుతుంది. ఇదే సూత్రం అన్ని ఆహార పదార్థాలకి వర్తిస్తుంది.

# పసుపు ఛాతీలో కఫాన్నితొలగించి, దగ్గును నివారిస్తుంది



ఛాతీ రద్దీ అనేది చాలా మందిని చాలా ఇబ్బందులకు గురిచేస్తుంది. కానీ తరచుగా దాన్ని ఎలా తొలగించాలి అనేది చాలా మందిని ప్రభావితం చేసే విషయం. అయితే ఆసుపత్రికి వెళ్లకుండానే ఈ సమస్యను పరిష్కరించుకోవచ్చు

ఛాతీ రద్దీ సాధారణ రద్దీ కంటే చాలా తీవ్రమైన పరిస్థితి.దీనిని పరిష్కరించడానికి ఏమి చేయాలో తరచుగా గందరగోళాన్ని సృష్టిస్తుంది. ఛాతీలో కఫం తరచుగా శ్వాసలోపం మరియు ఛాతీ నొప్పి యొక్క అసౌకర్యాన్ని తీవ్రతరం చేస్తుంది.

పసుపు ఇన్ని హెల్త్ కేర్ బెనిఫిట్స్ అందించేది మరేదీ లేదని చెప్పొచ్చు. ఇది విషానికి కూడా అనేక విధాలుగా సంక్షోభం అని చాలా మందికి తెలియదు. ఆరోగ్యానికి చేటు చేసే ఛాతీలో కఫాన్ని పోగొట్టుకోవడానికి పసుపును ఉపయోగించవచ్చు. ఛాతీ ఇన్ఫెక్షన్ల చికిత్సకు పసుపు ఉత్తమమైనది.

పసుపు ఆరోగ్య పరంగా అనేక సమస్యలను పరిష్కరిస్తుంది. కఫం కోసం పసుపును ఎలా సమర్థవంతంగా ఉపయోగించాలో గమనించాలి. గోరువెచ్చని నీటిలో ఉప్పు, కొద్దిగా పసుపు వేసి మూడు నాలుగు రోజులు ఈ నీళ్ళు తాగితే కఫకట్టు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇది ఛాతీలో ఏదైనా పెద్ద కఫాన్ని తొలగిస్తుంది.

పసుపులాగే అల్లం కూడా ఆరోగ్య పరంగా ఎంతో మేలు చేస్తుంది. దీన్ని రోజూ తీసుకోవడం వల్ల కఫమే కాకుండా అనేక ఇతర వ్యాధులకు పరిష్కారాలు కనుగొనవచ్చు. ఇది యాంటీవైరల్ లక్షణాలను కలిగి ఉంటుంది. అల్లంలో యాంటీ బ్యాక్టీరియల్ మరియు యాంటీ వైరల్ పవర్ చాలా ఉంది.

కావలసిన పదార్థాలు ఐదు లేదా ఆరు అల్లం ముక్కలు, ఒక టీస్పూన్ ఎండుమిర్చి, ఒక టీస్పూన్ తేనె మరియు రెండు కప్పుల నీరు. నీటిని వేడి చేసి అందులో అల్లం వేసి మరిగించి వీలైనంత వరకు నీటిని వడకట్టాలి. తర్వాత అందులో కాస్త తేనె మిక్స్ చేసి తినాలి. ఇది ఛాతీలో కఫం వదిలించుకోవడానికి సహాయపడుతుంది.

ఆపిల్ సైడర్ వెనిగర్ ఆరోగ్య సంరక్షణ మరియు అందం రెండింటికీ ఉపయోగించవచ్చు. ఆపిల్ సైడర్ వెనిగర్ కఫం చికిత్సకు కూడా ఉపయోగించవచ్చు. ఇది ఛాతీలో కఫం నుండి త్వరగా ఉపశమనాన్ని అందిస్తుంది. ఈ ప్రమాదకరమైన ఆరోగ్య సంరక్షణ పరిస్థితికి ఇది త్వరిత పరిష్కారం.

ఆరోగ్య రక్షణ కోసం మరియు ఛాతీ రద్దీని తగ్గించడానికి, ఆపిల్ సైడర్ వెనిగర్‌ను కొద్ది మొత్తంలో తీసుకుని, ప్రతిరోజూ మీ బుగ్గలపై రుద్దండి. ఇది అన్ని కఫం మరియు జలుబు సమస్యలను నయం చేస్తుంది. ఆపిల్ సైడర్ వెనిగర్ ఈ సమస్యను త్వరగా పరిష్కరిస్తుంది.

ఇది కాకుండా, ఛాతీలో కఫం వదిలించుకోవడానికి పైన పేర్కొన్న పద్ధతులను ఉపయోగించవచ్చు. ఇవి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందించే పద్ధతులు అనడంలో సందేహం లేదు.

మరొక పరిష్కారం ఆవిరి పట్టుకోవడం. ఇది మనమందరం చేసే పని, కానీ మనం కొద్దిగా భిన్నమైన రీతిలో ఆవిరిని పట్టుకోవచ్చు. ఎలాగో చూద్దాం. ఆవిరి పట్టాలంటే కొద్దిగా కర్పూరం తులసిని ఐదు కప్పుల నీళ్లలో వేసి ఆవిరి మీద ఉడికించాలి. ఇది కఫాన్ని వదులుతుంది. ఈ ఆవిరి సంగ్రహణ పెద్ద అస్థిరమైన కఫాన్ని కూడా నిరోధించడంలో సహాయపడుతుంది.

# రోజుకు ఎన్ని నీళ్లు తాగాలి..



మనం ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండటానికి రో జూ తగినంత నీరు తాగడం తప్పనిసరి. నీరు మనల్ని హైడ్రేట్‌గా ఉంచి, శరీరంలోని మురికిని తొలగించడంలో సహాయపడు తుంది. అయితే, శరీరాన్ని శుభ్రపరచడానికి ఎంత నీరు త్రాగాలి? అనే ప్రశ్నకు చాలా మంది దగ్గర సమాధానం ఉండదు. నీరు తక్కువగా తాగినా? ఎక్కువగా తీసుకున్నా.. ఆరోగ్యానికి నష్టం జరిగే అవకాశం ఉంది.

సరిపడా నీళ్లు తాగితే.. ఈ లాభాలు ఉంటాయి. నీరు శరీరంలో అనేక విధులు నిర్వహిస్తుంది. కణాలకు పోషణ, ఆక్సిజన్ పంపిణీ చేస్తుంది. మూత్రాశయం, శరీరం నుండి మురికిని (బాక్టీరియా, టాక్సిన్స్) తొలగిస్తుంది. సరైన జీర్ణక్రియ మలబద్ధకాన్ని నివారిస్తాయి. బీపీని కంట్రోల్‌లో ఉంచు తుంది. కీళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. శరీర భాగాలు, కణజాలాలను రక్షిస్తుంది. సాధారణ శరీర ఉష్ణోగ్రతను నిర్వహిస్తుంది. శరీరంలో ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్ చేస్తుంది. సరిపడా నీళ్లు తాగకపోతే నష్టాలు. కిడ్నీ సంబంధిత సమస్యలు, రక్తప్రసరణ సమస్య, శరీర ఉష్ణోగ్రత పెరగడం, జీర్ణ సంబంధమైన సమస్యలు, శరీరం తాజాదనాన్ని కోల్పోవడం, అధిక బరువు, మూత్రనాళ ఇన్ఫెక్షన్లు మొదలైన సమస్యలు ఎదురవుతాయి.

**నీళ్లు ఎక్కువగా తాగడం వల్ల వచ్చే నష్టాలు..**

మీరు నీరు ఎక్కువగా త్రాగితే, అది ఓవర్‌హైడ్రేషన్‌కు దారితీస్తుంది. దీని వల్ల తరచుగా మూత్రవిసర్జన, శరీరంలో ఎలక్ట్రోలైట్స్ లేకపోవడం, వికారం, చేతులు, కాళ్ల రంగులో మార్పు, కండరాల తిమ్మిరి, తలనొప్పి, అలసట వంటి సమస్యలు ఉన్నాయి.

**ఎన్ని నీళ్లు తాగాలి..**

మన వయస్సు, శారీరక శ్రమ, జండర్, ఉష్ణోగ్రత, శరీర బరువుపై మనం ఎన్ని నీళు తాగాలో ఆధారపడి ఉంటుందని హార్వర్డ్ మెడికల్ స్కూల్ పేర్కొంది. ప్రతి గంటకు 2 నుంచి కప్పుల నీరు త్రాగాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. వాతావరణం వేడిగా ఉంటే, మీరు వ్యాయామం చేస్తుంటే వాటర్ క్వాంటిటీ ఇంకా పెంచాలి. ఒక ఆరోగ్యకరమైన మనిషి ఒక రోజులో 2-3 లీటర్ల నీరు త్రాగాలి.

**మీ యూరిన్‌ను టెస్ట్ చేయండి..**

మన యూరిన్ రంగు.. మన ఆరోగ్యం గురించి చెబుతుంది. మన యూరిన్ ముదురు రంగులో ఉంటే.. అది డీహైడ్రేషన్‌కు సంకేతం. అదే సమయంలో, తరచుగా క్లియర్‌గా యూరిన్ వస్తే.. ఓవర్-హైడ్రేషన్‌కు కారణం.

# నేడు ప్రపంచ కాలేయ దినోత్సవం

## కాలేయం ఆరోగ్యంగా ఉండాలంటే ఏం చేయాలి



ఒక వ్యక్తి ఆరోగ్యం విషయానికవ స్తే కాలేయం పాత్రం చాలా కీలకం అనే చెప్పాలి. కాలేయం ఆరోగ్యంగా ఉంటే వ్యక్తి కూడా ఆరోగ్యంగా ఉంటారు. అందుకే ఆరోగ్యం విషయంలో కాలేయం పాత్ర గురించి అవగాహన పెంచడానికి, కాలయానికి సంబంధించిన వ్యాధులు, పరిస్థితుల గురించి ప్రజల్లో చైతన్యం పెంచడానికి ప్రతీ సంవత్సరం ఏప్రిల్ 19న ప్రపంచ కాలేయ దినోత్సవంగా జరుప ుకుంటారు.

శరీరంలో రెండవ అతిపెద్ద అవయవం కాలేయం. ఇది శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవం. మెదడు తర్వాత రెండవది. ఎందుకంటే మానవ శరీరంలో రోగనిరోధక శక్తి, జీర్ణక్రియ, జీవక్రియపై ప్రతిబింబించే శరీరంలోని వివిధ కీలకమైన విధులకు కాలేయం బాధ్యత వహిస్తుంది. సాధారణంగా, హెపటైటిస్‌బి, సి, ఆల్కహాల్ లేదా డ్రగ్స్ దుర్వినియోగం వంటి ఇతర కారణాల వల్ల కాలేయం దెబ్బతింటుంది. అయితే, కాలేయం ఆరోగ్యంగా ఉండాలంటే ఏం చేయాలి? ఏం చేయకూడదో ఇప్పుడు తెలుసుకుందాం..

**చేయకూడనివి..** కొవ్వు పదార్థాలు ఎక్కువగా తినకూడు. ప్రాసెస్ చేసిన ఆహారాలకూ దూరంగా ఉండాలి. ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్నందున.. కాలే యంపై దుష్ప్రభావం చూపు తుంది. ఇవి శరీరంలో చక్కెర స్థాయిని కూడా పెంచుతాయి. సంతృప్త, ట్రాన్స్ కొవ్వు పదార్థాలకు దూరంగా ఉండండి. ముఖ్యంగా ఫ్రై చేసిన ఆహారాలు అస్సలు తీసుకోవద్దు. మద్యం సేవించకూడదు. ఆల్కహాల్ డీహైడ్రేటింగ్ ఏజెంట్‌గా పని చేస్తుంది. దాంతో శరీరంలోని టాక్సిన్‌లను తొలగించడంలో కాలేయం శ్రమించాల్సి వస్తుంది. మాంసాహారం కూడా అధికంగా తీసుకోవద్దు. చాక్లెట్లు, క్యాండీలు, కూల్‌డ్రింక్స్ వంటి అధిక షుగర్ కంటెంట్ ఉన్న పదార్థాలు అస్సలు తినొద్దు.

ఏం చేయాలి.. కాలేయం ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. బచ్చలికూర, బ్రోకలీ, కాబేజీ వంటి ఆకుపచ్చని కూరగాయలు తీసుకోవాలి. ఈ కూరగాయలు శరీరాన్ని శుభ్రపరిచే ప్రక్రియను మెరుగుపరుస్తాయి. వాల్‌నట్స్, అవకాడోలు తినడం, ఆలీవ్ ఆయిల్‌తో వంటలు చేసుకోవడం ప్రారంభించండి. ఆరోగ్యకరమైన కాలెం కావాలంటే.. హైడ్రేట్‌గా ఉండటం ముఖ్యం. నీరు సహజమైన నిర్విషీకరణ ఏజెంట్‌గా పని చేస్తుంది. అలా కాలేయం శరీరంలోని వ్యర్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. మీరు తినే ఆహారంలో పండ్లను అధికంగా చేర్చుకోండి. ఇంకా ముఖ్యమైన విషయం ఏంటంటే.. క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి.

# ఈ నాలుగు అలవాట్లు ఒక వ్యక్తిని ధనవంతుడిని చేస్తాయి..!



.ఒక వ్యక్తి జీవితం చాలా విలువైనది. జీవితాన్ని విజయవంతంగా, అర్థవంతంగా మార్చుకోవాలనుకుంటే కొన్ని విషయాలలో జాగ్రత్తగా వ్యవహరించడం చాలా ముఖ్యం. వాటిని పాటించడం ద్వారా ఒక వ్యక్తి తన జీవితంలో విజయం సాధిస్తారని ఆచార్య చాణక్య చెబుతున్నారు.

**.డబ్బు ఆదా చేయండి:** సంపదను కూడబెట్టుకోవాలి. ఆపద సమయాల్లో ఇది ఉపయోగపడుతుంది. చాణక్య నీతి ప్రకారం.. ఆపద సమయాల్లో డబ్బు నిజమైన స్నేహితుడి పాత్ర పోషిస్తుంది. ఇది మన విశ్వాసాన్ని పెంచుతుంది.

**.ఆదాయం కంటే ఎక్కువ డబ్బు ఖర్చు చేయడం:** చాలా మంది ప్రజలు తమ ఆదాయం కంటే ఎక్కువ ఖర్చు చేస్తారు. ఇది సమస్యలు తెచ్చిపెడుతుంది. దీంతో టెన్షన్ పెరుగుతుంది. ఇంట్లో గొడవలు కూడా తలెత్తుతాయి. అందుకే అనవసరంగా ఖర్చు పెట్టొద్దు. అవసరమైనప్పుడు మాత్రమే డబ్బు ఖర్చు చేయండి.

**.అనైతిక చర్యలు చేయవద్దు:** చాణక్య నీతి ప్రకారం, ఒక వ్యక్తి ఎప్పుడూ తప్పుడు పనులు చేయొద్దు. ముఖ్యంగా చెడు అలవాట్లు మనిషిని పేదవాడిగా మారుస్తాయి. తప్పుడు పనులకు దూరంగా ఉండాలి. అనైతిక పనులు చేయడం వల్ల లక్ష్మి దేవి ఆ ఇంటి నుంచి వెళ్లిపోతుంది.

# యాపిల్ సైడర్ వెనిగర్ తాగుతున్నారా..



యాపిల్ సైడర్ వెనిగర్ మొత్తం కొలెస్ట్రాల్, LDL అంటే చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను గణనీయంగా తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయన్ని నిరూపణ కాలేదు. అయితే, దీనిని తీసుకోవడం వల్ల జంతువులు, మనుషులల్లో ఎన్నో ఎఫెక్ట్స్ ఉంటాయి.

**యాంటి మైక్రోబియల్ బెనిఫిట్స్..**

చాలా రోజుల నుండి ACV దాని యాంటీ మైక్రోబయల్ లక్షణాల కోసం వాడతారు. అయితే ఇటీవలి అధ్యయనాలు ఈకోలి వంటి బ్యాక్టీరియాను తగ్గించడంలో ప్రభావాన్ని చూపిస్తాయి. అయినప్పటికీ అంటువ్యాధులను తగ్గించడంలో ఇదొక్కటే పరిష్కారం కాదని కూడా అధ్యయనం చెబుతోంది.

**బరువు తగ్గతారా..**

ACV బరువు తగ్గిస్తుందని ఎక్కడ నిర్ధారణ కాలేదు. కానీ, కొన్ని అధ్యయనాలు ACV గ్యాస్ట్రిక్‌ని తగ్గించడం, పొలిసిస్ పెరుగుదల అంటే కొవ్వుని తగ్గించడం, గ్లూకోజ్ పెరిగిన కారణంగా అనేక లాభాలను తీసుకొస్తాయని చెబుతుంది. ఈ కారకాలు పరోక్షంగా బరువు తగ్గడాన్ని ప్రభావిం చేస్తాయి. అయినప్పటికీ ఆహారం, వ్యాయామం లేకుండా ACV మాత్రమే తీసుకుంటే లాభం లేదు.

ACV నష్టాలు..

ACVలో అధికంగా ఆమ్లత్వం ఉంటుంది. ఈ కారనంగా గర్భిణీ, పాలిచ్చే తల్లులకి అంత మంచిది కాదు. దంతాలలో ఉండే ఎనామెల్‌కి అస్సలు మంచిది కాదు. దీనిని తీసుకున్న తర్వాత దంతాల ఎనామెల్‌కి నష్టం జరిగిందని ఎలుకల్లో చేసిన అధ్యయనాలు చూపిస్తున్నాయి. కానీ.. మనుషులపై చేసిన ఏ పరిశోధన నిరూపించలేదు. ACVని డైరెక్ట్‌గా ఎప్పుడు తీసుకోకూడదు. ఓ గ్లాస్ నీటిలో కొద్ది పరిమాణంలో కలిపి దానిని మాత్రమే తాగాలి.

**జీర్ణ సమస్యలు..**

కొద్ది మందికి ACV తీసుకోవడం వల్ల అజీర్ణ సమస్యలు కారణమవుతుంది. వారికి వికారంగా అనిపిస్తుంది. అందుకే తీసుకోకపోవడమే మంచిది.

**ఎలా తీసుకోవాలంటే..**

ACV లో ఎక్కువగా ఆమ్లత్వం ఉంటుంది. కానీ, దీని వల్ల కొంతమందికి ఇబ్బంది కలుగుతుంది. అయితే నీటిలో కలిపి తాగితేనే మంచిది.

1 స్పూన్ ఫుల్ ACVని ఓ గ్లాసు నీటిలో కలపండి. భోజనానికి 15 నుంచి 20 నిమిషాల ముందు దీనిని తాగడం మంచిది.

# జొన్న రొట్టెలు తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు?



జొన్న రొట్టెలు ఆరోగ్యానికి మంచివంటారు. మన భారతదేశంలో జొన్నలను బాగానే పండిస్తుంటారు. గతంలో కంటే ఈ మధ్య కాలంలో జొన్న రొట్టెలను తినేవారి సంఖ్య పెరిగిపోయింది. ఎందుకంటే జొన్నల్లో ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి. చపాతీ మాత్రమే తినేవాళ్లు ఇప్పుడు జొన్న రొట్టెలను తినేందుకు ఇష్టపడుతున్నారు. జొన్న రొట్టెలు చాలా బలవర్ధకమైన ఆహారం అనే చెప్పాలి. జొన్న రొట్టెల వల్ల ఎముక బలంగా ఉంటాయి. జొన్న పిండితో చేసిన ఇతర వంటకాలు సులభంగా అరుగుతాయి. దాని వల్ల బరువు పెరగకుండా ఉంటారని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. జొన్నల్లో ఫైబర్ కంటెంట్ అధికంగా ఉండటం వల్ల చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. దాని వల్ల గుండె జబ్బులు రాకుండా స్ట్రోక్ రాకుండా ఉంటాయి. అందుకు క్రమం తప్పకుండా జొన్న రొట్టెలు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

**జొన్నరొట్టెలతో ప్రయోజనాలు:**

జొన్నల్లో గ్లూటెన్ ఉండదు.

ఫైబర్ అధికంగా ఉంటుంది.

రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించే గుణం ఉంది.

జొన్నల్లో ప్రొటీన్ ఎక్కువగా ఉంటుంది.

ఐరన్, మెగ్నీషియం, కాపర్, కాల్షియం, జింక్, విటమిన్ బీ3 వంటివి ఉండటం వల్ల ఎముకలకు ఎంతో బలం.

బరువు తగ్గాలనుకునేవారికి జొన్నలు ఎంతో ఉపయోగకరం.

మలబద్ధకాన్ని దూరం చేస్తుంది.

జొన్న రొట్టె గుండె ఆరోగ్యాన్ని పెంచుతుంది.

రక్త ప్రసరణ మెరుగు పడుతుంది.

జొన్నల్లో కాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా ఉండే విధంగా చేస్తుంది. అలాగే రక్తం బాగా తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనత నుంచి బయటపడవచ్చు.

**షుగర్ లెవల్స్ కంట్రోల్..**

జొన్నలతో డయాబెటిస్ ఉన్నవాళ్లకు షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. జొన్న రొట్టె డయాబెటిస్ వాళ్లకు ఎంతో మేలు చేస్తుంది. జొన్నల్లో ప్రొటీన్స్, ఫైబర్ అధికంగా ఉండటం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. అజీర్ణం, గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యల నుంచి బయటపడవచ్చు. జొన్నల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వీటితో పాటు గుండెజబ్బులు, క్యాన్సర్ వంటి సమస్యలను దూరం చేస్తాయి.

# కొణతాల నామినేషన్ కు తరలిరండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయంలో గురువారం ఉదయం టిడిపిపట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కే కే వి ఏ నారాయణరావు అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అనకాపల్లికి సరియైన అభ్యర్థిగా కొణతాల రామకృష్ణ ను నియమించారని బిజెపి అధినాయకత్వం సమర్థుడైన నాయకుడు సీఎం రమేష్ ను పార్లమెంట్ అభ్యర్థిగా నియమించాలని వీరిద్దరిని గెలిపించే బాధ్యత ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ పైనే ఉందని ప్రతి కార్యకర్త నామినేషన్ పర్వం నుండి 23 రోజులు కష్టపడి పనిచేయాలని ఎన్నికల్లో ఇంటింట ప్రచారం నుండి ఎన్నికల ముగిసే వరకు మీ వంతు కర్తవ్యాన్ని గతంలో ఎలా నిర్వహించారో ఇప్పుడు కూడా అదేవిధంగా నిర్వహించాలన్నారు. డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ శు క్రవారం ఉదయం ఉమ్మడి అభ్యర్థి జనసేన అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా ప్రతి వార్డు నుండి 100 మంది సభ్యులు తక్కువ కాకుండా హాజరు అయ్యేవిధంగా కృషి చేయాలని వార్డుల వారీగా సమీకరణం చేసి జనసేన కార్యాలయం రింగ్ రోడ్డు చేరుకోవాలని అక్కడ నుండి ఊరేగింపుగా ఆర్వో కార్యాలయంకు చేరుకుంటామని నాయకులకు కార్యకర్తలకు నారాయణరావు వివరించారు. ఉమ్మడి ఎంపీఅభ్యర్థి సీఎం రమేష్ కుమారుడు రిత్విక్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి రామకృష్ణ కు గాజు గ్లాస్, ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ కు కమలం గుర్తులపై తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు వివరించాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బొలిశెట్టి శ్రీనివాసరావు కొట్ని రామకృష్ణ బోడి వెంకటరావు పాలిమేర నాయకుడు బొడ్డేడ మురళి గుడాల సత్యనారాయణ కాండ్రేగుల సత్యనారాయణ కొణతాల రత్నకుమారి మల్ల గణేష్ మల్ల శివన్నారాయణ కర్రి మల్లేశ్వరరావు దూలం ప్రసాద్ కొట్ని రాంబాబు దాడి కోటి, గుర్రాల వాసు బుద్ధ భువనేశ్వరరావు పిళ్ళా తారకేసు అయితా అప్పలనారాయణ పల్లా సత్య అప్పారావు భరణికాన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 20న నామినేషన్ కి సిద్ధం కండి

● 22న సీఎం జగన్ రోడ్డు షో ● శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నుండి ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశించిన ఫలితాలకు మన నియోజక వర్గం నుండి మంచి మెజార్టీ కి కృషి చేస్తున్న నేతలందరకీ వాసుపల్లి గణేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఆశీల మెట్ట కార్యాలయంలో గురువారం ఉదయం 20న శనివారం ఉదయం 9 గంటలకు ప్రారంభం కానున్న నామినేషన్ ప్రక్రియకు నియోజకవర్గ నేతలతో సమావేశమయ్యారు. వారితో పాటు రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ హాజరయ్యారు.

ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్కుమార్ మాట్లాడుతూ వైసిపి అభ్యర్థిగా జగనన్న పిలుపు మేరకు 20న శనివారం నామినేషన్ ప్రక్రియకు ప్రతి ఒక్కరు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఆ రోజు ఉదయం శ్రీకనక మహాలక్ష్మి అమ్మవారి పాదాల చెంత నుండి నామినేషన్ ఉత్సవ్ మొదలై గోశాల ఆసుపత్రి, పంజాబ్ జంక్షన్ టౌన్ కొత్తరోడ్ మీదుగా పూర్ణ మార్కెట్ దుర్గాలమ్మ వారి ఆశీస్సులు తీసుకుని టర్నర్ చౌల్ట్రిలో గల ఎమ్మార్వో ఆఫీస్ కి వెళ్లి నామినేషన్ వేస్తామన్నారు. 22న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రోడ్డు షో మన ప్రాంతం లో కూడా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.

ఇప్పటికే దక్షిణలో అన్ని వార్డుల నుండి ప్రజల నుండి మంచి స్పందన లభించడం సంతోషమన్నారు. తనతో పాటు వార్డు నేతలంతా గడపగడపకు వెళ్లి ప్రజలకు ఓటు అభ్యర్థించే లోపే వారే వాసుపల్లి వైసీపీకి కానుకగా అందిస్తాం అనడం రెట్టింపు ఉత్సాహాన్ని ఇస్తున్నాయన్నారు.

ఈ కార్యక్రమంలో 27, 29, 30, 31, 32, 33, 34, 35, 36, 37, 38, 39, 41, 42 వార్డులకు సంబంధించి కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు, ఆలయ చైర్మన్లు, వివిధ ఆలయ కమిటీ సభ్యులు, వైసిపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థులు రామకృష్ణ, రమేశ్ లను గెలిపించండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ, తెలుగుదేశం, జనసేన కూటమి అభ్యర్థులు గెలవాలని, అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా కూటమి తరపున పోటీ చేస్తున్న మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ,బీజేపీ ఎంపీ అభ్యర్థి ప్రస్తుత రాజ్యసభ సభ్యులు సి.ఎమ్.రమేశ్ లను ప్రజలు గెలిపించాలని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి ప్రజలను కోరారు గురువారం అనకాపల్లి నియోజకవర్గ పరిధిలోని బిఆర్టీ కోలని, తుమ్మపాల గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రచారం చేశారు ఈ సందర్భంగా భీశెట్టి మాట్లాడుతూ ప్రజలు తమ విలువైన ఓటు హక్కును మంచి అభ్యర్థులకి వేసి విజయం చేకూర్చాలని,ఒక్క ఛాన్స్ అని అడిగిన వారికి మరో ఛాన్స్ ఇచ్చి మోసపోవద్దని కోరారు,జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం ,గంజాయి అమ్మకాలు చేసి ప్రజలను ముఖ్యంగా యువతను బానిసలుగా మార్చేసారని, ఎన్నికలు అంటే బంధుత్వాలు, మందుత్వాలు కాదని, రామకృష్ణ లాంటి మంచి నాయకుడు రాష్ట్ర శాసనసభలో ఉంటే ప్రజా సమస్యలపై స్పందిస్తారని సాగు త్రాగునీటి ప్రాజెక్టులపై పూర్తి స్థాయిలో అవగాహన ఉన్న ఒకేఒక్క నాయకుడు కొణతాల అని భీశెట్టి అన్నారు. ప్రజలు వైఎస్ఆర్ పార్టీకి అధికారం ఇచ్చిన తరువాత ఉత్తరాంధ్ర లో ఒక్క కొత్త పరిశ్రమ రాకపోగా ఉన్న పరిశ్రమలు మూత పడిపోయి యువతకు ఉపాధి లేని పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. రాష్ట్ర విభజన హామీలను సాధించడంలో కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, కనుబుడ్డి నరసింగరావు, కొలసాని రమణ,పిల్లా హరి శ్రీనివాసరావు, మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మమ్ము గెలిపిస్తే నిత్యం ప్రజల్లోనే ఉంటూ, ప్రజా సమస్యలు తీరుస్తాం!



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగర అభివృద్ధి కోసం కంకణం కట్టుకున్న తమను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే నగర ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు తీరుస్తామని విశాఖ పార్లమెంట్ వైసిపి అభ్యర్థిని డాక్టర్ బొత్స ఝాన్సి, విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఉత్తర నియోజకవర్గ పరిధిలో గల 34 రజక సంఘాల అధ్వర్యంలో జరిగిన రజకుల ఆత్మీయ సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బొత్స ఝాన్సి మాట్లాడుతూ రాష్ట్ర ప్రగతికి దిక్సూచిలా ఉన్న విశాఖ నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి అంతర్జాతీయ నగరంగా తీర్చి దిద్దాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంకల్పించారని, అతని ఆశయానికి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అతన్ని దీవించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఉత్తర నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు మాట్లాడుతూ చాలా సంవత్సరాల నుంచి ఉత్తర నియోజకవర్గ ప్రజా సేవలో ఉన్న తమను రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే నిత్యం నియోజకవర్గ ప్రజలమధ్యనే ఉంటూ వారి సమస్యలు తీరుస్తామని హామీ ఇచ్చారు. విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు మాట్లాడుతూ మే నెల 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసిపిఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే నియోజక వర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ రజక సంఘము నాయకులు కోడూరి సత్యనారాయణ, పొన్నాడ మోహన్ రావు, రామ్మోహన్, జైనాథ్, సిహెచ్. అప్పారావు, వెంకటరావు, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ కె.సూర్య నారాయణ, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో సమ్మర్ క్యాంపు 2024 పోస్టర్ రిలీజ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈ రోజు ఉదయం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో విశాఖపట్నం మరియు అల్లూరి జిల్లాల్లో సమ్మర్ క్యాంపు 2024 (బాలల వేసవి శిబిరం ) నిర్వహణ నిమిత్తం ఆసరా ఛారిటబుల్ సొసైటీ (ఏ.సి.ఎస్) మరియు గౌతు లచ్చన్న ఆర్గనైజేషన్ ఫర్ వీకర్ సెక్షన్స్ (గ్లో) సంస్థలు బుక్స్ అండ్ స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేశాయి. సమ్మర్ క్యాంపులను వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ (వి.సి.సి) విశాఖపట్నం జిల్లాలో, గిరి బాల నేస్తం (జి.బి.ఎన్) అల్లూరి సీతారామ రాజు జిల్లాలో నిర్వహిస్తారు. ఆటపాటలు బాల్యము మరచిపోలేని విధంగా తోటి స్నేహితులతో కలసి వేసవిలో ఆటవిడుపు తో పాటు విజ్ఞానం, వినోదం అందిస్తుంది ఈ క్యాంపు. "సమ్మర్ క్యాంప్ ఏప్రిల్ 25 నుండి మే 10 వరకు 15 రోజుల పాటు నిర్వహించబడుతుంది. క్రీడలను ప్రోత్సహించడం మరియు బాలలలో పఠనాభిమానాన్ని పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తుంది. వివిధ కార్యకలాపాలు, వర్క్‌షాప్‌లలో పాల్గొనడం ద్వారా, శారీరక దృఢత్వం, పఠనం యొక్క ఆనందం మరియు వారిలో విలువలను పెంపొందించాలని లక్ష్యంగా నిర్వహించడం జరుగుతుందని ఆసరా ఛారిటబుల్ సొసైటీ ప్రెసిడెంట్ సి. సునీత అన్నారు.

గ్లో సంస్థ నుంచి శ్రీ వెంకట గిరి మాట్లాడుతూ మొత్తం 165 కేంద్రాలలో క్యాంపు ల నిర్వహణ కు అవసరమైన కిట్స్ ఇవ్వడం జరిగింది. విశాఖపట్నం జిల్లాలో 125 చోట్ల మరియు అల్లూరి జిల్లాలో 40 చోట్ల నిర్వహించడం జరుగుతుంది. ఒంటరితనం పిల్లలను వేధిస్తున్న సమస్య. ఇటువంటి వాటిల్లో పాల్గొనడం ద్వారా నలుగురు తో కలసిమెలసి వుండడం, మంచి చెడు తెలుసుకునే అవకాశం ఉంటుంది అన్నారు.

వ్యవస్థాపకులు డా.కె.రమాప్రభ ఈ 2 సంస్థలతో పాటు కొంతమంది వ్యక్తులు అందించిన ఈ సహాయం నిస్సందేహంగా బాలల సమగ్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. పిల్లలు కలవడమే ఒక చైతన్యం. అలా కలుసుకొని మాట్లాడడం, ఆటలు ఆడడం, బొమ్మలు చేయడం, బొమ్మలు వేయడం, పుస్తకం చదవడం ,కథ చెప్పడం, ఇంటి పనులు చేయడం, పాటలు,డాన్స్ ఇలా ఎన్నో వారికి నచ్చిన అంశాలతో క్యాంపు నిర్వహించడం జరుగుతుంది అన్నారు.

ఈ కార్యక్రమంలో భీమిలి, మధురవాడ, ఆరిలోవ, మద్దిలపాలెం, జగదాంబ, కంచరపాలెం, గాజువాక, స్టీల్, గోపాలపట్నం జోన్స్ నుంచి కన్వీనర్లు మరియు ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

# నామినేషన్ కు అభ్యర్థితో కలిపి 5గురుకి మాత్రమే అనుమతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈనెల 18వ తేదీ గురువారం నుంచి 25 వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నేపథ్యంలో జిల్లా ఎస్పీ పోలీసు సిబ్బందికి పలు ఆదేశాలను జారీ చేశారు నామినేషన్ సెంటర్ల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలి.

ట్రాఫిక్‌కు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలి.

ఏ ఇద్దరు అభ్యర్థులు ఒకేరోజు ర్యాలీ కాకుండా వేరు వేరు దినాలలో మరియు వేరు వేరు సమయాలలో ర్యాలీ కి అనుమతి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నోటిఫైడ్ తేదీలలో ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం 3.00 వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుంది. పబ్లిక్ సెలవు దినాలలో నామినేషన్ స్వీకరించ బడదు. నామినేషన్ల దాఖలు సమయంలో 100 మీటర్ల పరిధి వరకు గరిష్టంగా అభ్యర్థికి సంబంధించిన 3 వాహనాలు మాత్రమే అనుమతించ ˆబడతాయి, అలాగే అభ్యర్థితో సహా 5 గురు వ్యక్తులను మాత్రమే ఆర్.ఓ ఆఫీస్‌లోకి అనుమతించడం జరుగు తుంది. రేపటి నుంచి స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ పనిచేయడం మొదలు పెడతాయి కనుక చెక్ పోస్ట్ ల వద్ద మరియు డైనమిక్ వెహికల్ చెకింగ్ తో మరింత సమర్థవంతంగా పనిచేస్తూ అక్రమ మద్యం, గంజాయి, క్యాష్ మరియు ఫ్రీ బీస్ సీజర్స్ ని మరింతగా పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు.

# మత్స్యకారులంతా నా వాళ్ళు...



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మత్స్యకారుల సమస్యలు, అభివృద్ధి కోసం ఎనలేని సేవలందించానని ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. వారికి తనపై, జగనన్న ప్రభుత్వం పై అమితమైన ప్రేమ దూరం చేయాలని ప్రత్యర్థుల కుట్రలు తిప్పి కొట్టేలా ఓటు తో బుద్ధి చెప్పాలని కోరారు. అశీలమెట్ట కార్యాలయంలో గురువారం ఉదయం మాజీ కార్పొరేటర్ చింతపల్లి పోతురాజు ( పులిరాజు) ఆధ్వర్యంలో 30వార్డులో పెద్దమ్మవారి శ్రీరామ మందిరం కొత్త జాలకపేటకు చెందిన 50 మత్స్యకార కుటుంబాలు వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా వాసుపల్లికి గణేష్ కుమార్ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మత్స్యకారులకు ఏమి కావాలో అది అందించగలనన్నారు. ఎటువంటి సమస్యనైనా పరిష్కరించే మార్గం వైసిపి ప్రభుత్వం లో మాత్రమే దొరుకుతుందని చెప్పారు. రెండు ఓట్లు ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీ కి, తనకి ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గనగళ్ల రామరాజు పాల్గొన్నారు.

# బొత్స ఝాన్సీతో హేమంతకుమార్ మాట మంతి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** చట్టసభల్లో నిరుద్యోగ యువతకు ప్రాధాన్యత ఇవ్వండి అని మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ లక్ష్మికి వినతి పత్రం ఇచ్చిన ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంత కుమార్, బీచ్ వాకింగ్ కార్యక్రమంలో యువతను ఆకర్షించిన మాజీ ఎంపీ, ప్రస్తుత విశాఖ పార్లమెంట్ వైసిపి అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి గత కోవిడ్ కష్టకాలంలో ప్రైవేట్ స్కూల్ ఫీజులు 30 శాతానికి తగ్గించి రాష్ట్రవ్యాప్తంగా తల్లితండ్రులకు ఆర్థికంగా సహాయపడిన బొత్స కుటుంబానికి ధన్యవాదాలు, గెలిచిన తరువాత అర్హత ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించండి, నిరుద్యోగ సమస్యలన్నీ పరిష్కరించండి, నిరుద్యోగ యువతకు చట్టసభల్లో ప్రాధాన్యత ఇవ్వండి, ఈ విషయంపై ముఖ్యమంత్రిని నేరుగా కల్పించండి అని ఏపీ నిరుద్యోగ జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంత్ కుమార్ వినతిపత్రం అందించారు. ఎల్లప్పుడూ యువతకు అండగా నిలుస్తానని బొత్స ఝాన్సీ లక్ష్మి హామీ ఇచ్చారు.

## 19న అనకాపల్లి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి కొణతాల నామినేషన్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొణతాల రామకృష్ణ నామినేషన్ వేసేందుకు ముహూర్తం ఖరారు చేశారు. ఈ నెల 19 ఉదయం 11 గంటలకు స్థానిక గుండాల జంక్షన్ వద్ద ఉన్న రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయనున్నట్లు కొణతాల రామకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక రింగ్ రోడ్డు లో గల జనసేన పార్టీ కార్యాలయం వద్ద నుంచి భారీ ఎత్తున ఊరేగింపు తో మెయిన్ రోడ్డు, చిన్న నాలుగు రోడ్ల జంక్షన్ , ఎన్టీఆర్ విగ్రహం జంక్షన్, నెహ్రూ చౌక్ మీదుగా చోడవరం రోడ్డులోనున్న గుండాల జంక్షన్ వద్ద ఉన్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకొని నామినేషన్ దాఖలు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి అనకాపల్లి నియోజకవర్గంలో ఉన్న జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ పిలుపునిచ్చారు.

## ఘనంగా శ్రీశ్రీ బంగారుమాంబ పండుగ



పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం గొర్లివానిపాలెం ఆరాధ్య దేవత శ్రీ శ్రీ శ్రీ బంగారు మాంబ పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గొర్లి ఎరుకు నాయుడు వరలక్ష్మి ,ఉప సర్పంచ్ గొర్లి రామారావు, గొర్లి శ్రీనివాస్ ఏడుకొండలు, గొర్లి గిరిబాబు మరియు కె.వి.ప్రసాద్, చిప్పాడా రామారావు, పైల అప్పారావు వార్డ్ మెంబర్, పోల్ రెడ్డి అప్పారావు వార్డ్ మెంబర్ మరియు పైల రాధాకృష్ణ,గొర్లి లోకేష్ ,గొర్లి శివాజీ కుమార్,యాసవరపు బుజ్జి అనకాపల్లి మోహన్ , అనకాపల్లి శివ చూచుకోండి శ్రీను, గ్రామ పెద్దలు ,పుర జనులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.

# సమత కళాశాలలో సైబర్ క్రైమ్ గురించి అవగాహన సదస్సు






విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కంప్యూటర్ సాధనంగా లేదా తదుపరి నేరాలకు పాల్పడే మార్గంగా ఉపయోగించే అన్ని రకాల నేరపూరిత చర్యలు సైబర్ నేరం కింద వస్తాయని సైబర్ క్రైమ్ లో మోసపోతున్నటువంటి వారు ఏమి చేయాలో సూచనలు ఈరోజు సమతా కళాశాలలో సైబర్ క్రైమ్ గురించి అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి వి.వి. లక్ష్మీనారాయణ, (Former Joint Director, C.B.I) విద్యార్థులకు తెలియజేశారు. అంతేకాకుండా ఈరోజుల్లో స్మార్ట్ ఫోన్స్ వినియోగం వల్ల ఎక్కువగా సైబర్ నేరాలు జరుగుతున్నాయని, ప్రూఫ్ కి ఆధార్ కార్డు ఇవ్వడం వలన మన డేటా దొంగలించబడుతుందని, మరియు సోషల్ మీడియా వలన కూడా సైబర్ నేరాలు జరుగుతున్నాయని అలాగే సైబర్ నేరాలు ఎన్ని రకాలుగా చేస్తున్నారో విద్యార్థులకు వివరించారు. అనంతరం కళాశాల డీన్ ప్రొఫెసర్. ఎస్. విజయ రవీంద్ర మాట్లాడుతూ కంప్యూటర్ ద్వారా మోసాలకి పాల్పడటం లేదా టెక్నాలజీ ఉపయోగించి కంప్యూటర్లపై దాడి చేయడం ఈ రెండు చట్ట విరుద్ధమైన చర్యలే అని ఇవి కూడా సైబర్ నేరాల కింద వస్తాయని తెలియజేశారు. అనంతరం కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇంటర్నెట్ వంటి ఎలక్ట్రానిక్ మాధ్యమాలు ద్వారా వేధింపులకు గురిచేయడాన్ని సైబర్ స్టాకింగ్ అంటారని, సైబర్ దాడులకు గురైన వారు సైబర్ సెల్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ కు ఫిర్యాదు చేయవలసి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల రీసెర్చ్ డైరెక్టర్ ప్రొఫెసర్. మాధవిలత మరియు వివిధ శాఖాధి .పతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రావికమతం నుండి కింతలి తారు రోడ్డు నిర్మాణం పూర్తి

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలో రావికమతం నుంచి కింతలి వెళ్లే తారురోడ్డు నిర్మాణం పూర్తి కావడంతో రావికమతం, చినపాచీల, కొమ్మెర, కేబిపీ అగ్రహారం , గుమ్మాలపాడు, కవగుంట, ఎర్రబంద ,బుడ్డి బంద,పెదపాచీల, తదితర గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని ఏళ్లుగా ఈ రోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రజలు చాలా నరకయాతన పడేవారు. ఈ రోడ్డు గుండా ప్రయాణం చేయడానికి చాల ఇబ్బందులు ఎదుర్కొనేవారు. అటువంటి రోడ్డు అద్దం లా తయారు చేయడంతో ఆ ప్రాంత ప్రజలందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ దృష్టికి తీసుకువెళగా దానికి స్పందించిన ధర్మ శ్రీ ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి నిర్మాణం పూర్తి చేయించడంతో ఆయనకు ఆయా ప్రాంత ప్రజా ప్రతినిధులు ,ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. రావికమతం మండల కేంద్రం నుంచి మండల శివారు గ్రామమైన కవగుంట వరకు సుమారు 7 కిలోమీటర్ల మేరా రెండు కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టారు. ఈ రోడ్డు గుండా మండల కేంద్రానికి వెళ్లాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం అలాగే పలుచోట్ల ప్రమాదాలకు గురి అయ్యేవారు.

ఈ రోడ్డు మాడుగుల, రావికమతం మండలాలకు ప్రధాన రహదారి కావడంతో ఈ రోడ్డు గుండా ఎక్కువగా ప్రయాణాలు సాగిస్తుంటారు. ఎన్నో ఏళ్ల క్రితం వేసిన రోడ్డు మరల నేడు నూతన నిర్మాణానికి నోచుకోవడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే నియోజకవర్గంలో అనేక మారుమూల ప్రాంతాలకు సైతం ఎమ్మెల్యే ధర్మశ్రీ నిధులు మంజూరు చేయించి రోడ్లను బాగు చేయడం ఆయన చేసిన కృషికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దీంతో కవగుంట , కేబిపీ అగ్రహారం, కొమిర, చినపాచిల, గుమ్మాలపాడు, రావిక మతం గ్రామాలకు చెందిన సర్పంచులు దాసరి సూర్యకుమారి, కలిగిరి ప్రసాద్, కొమార ప్రసాదు, గొర్ల రవికుమార్ బంటు సన్యాసిరాయుడు, ఎంపీటీసీ బంటు శ్రీనివాసరావు ఆయా గ్రామాల ప్రజలు పలువురు చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ కి అభినందనలు తెలిపారు.

# సర్వేలకు బంద్

నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో అన్ని రకాల సర్వేలకు ఫుల్‌స్టాప్ పడ్డట్టయింది. నేటి నుంచి ఏ సంస్థ, ఏ వ్యక్తి.. ఎన్నికలకు సంబంధించి ఎలాంటి సర్వేలు ప్రజలకు వెల్లడించకూడదు. ప్రీపోల్ సర్వే కానీ, ఒపినియన్ పోల్ సర్వే కానీ, అంశాల వారీ సర్వే కానీ.. ఎలాంటి సర్వే వెల్లడించకూడదు. జూన్ 1న మాత్రం ఎగ్జిట్ పోల్ సర్వే వెల్లడించడానికి ఎన్నికల సంఘం అనుమతించింది.

## ఎంపి అభ్యర్థి సిఎం రమేష్‌తో నాయకుల భేటీ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సిఎం రమేష్ తో,గురువారం చోడవరం, మాడుగుల నియోజకవర్గ దళిత సంఘం నాయకులు, ఉమ్మడి పార్టీల నాయకులు భేటీ అయ్యారు. త్వరలో ఈ రెండు నియోజకవర్గ స్థాయిలో దళితుల పంతం-వైసీపీ అంతం అనే నినాదంతో భారీ స్థాయిలో సమావేశం ఏర్పాటుచేస్తున్నామని,ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలని సిఎం రమేష్ ను వారు ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీ.ఎం రమేష్ మాట్లాడుతూ వారు ఏర్పాటుచేస్తున్న కార్యక్రమానికి తప్పకుండా వస్తాను అని అంటూ,అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో తన పట్ల చూపిస్తున్న అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాలతో పాటు దళితులకు సైతం పెద్దన్న గా అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు.

# పేకాట స్థావరాల పై దాడులు



రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలో మేజర్ పంచాయతీ కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధి కిత్తం పేట గ్రామ శివరు ప్రాంతంలో కొందరు పేకాట ఆడుతున్నట్టు సమాచారం తో కొత్తకోట సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ రావు తన సిబ్బంది తో దాడులు నిర్వహించగా పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులుని అదుపులోకి తీసుకోవటం జరిగిందని వారి దగ్గర నుండి 8150 రూపాయలు డబ్బులు స్వాధీన పరచుకొని,పేకాట ఆడే వ్యక్తులు పై కేస్ నమోదు చేసి, కోర్ట్ లో హాజరు పరుస్తామని పత్రికా విలేకరుల కి స్థానిక ఎస్ ఐ తెలిపారు.

## సిద్ధం సభను, నామినేషన్‌ను విజయవంతం చేయండి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఈనెల 20 వ తేది న తాళ్లపాలెం గ్రామ సమీపంలో జరగనున్న రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభను విజయవంతం చేయాలని అలాగే ఈనెల 24వ తారీఖున జరుగు నామినేషన్ ప్రక్రియకు భారీగా తరలివచ్చి ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. స్థానిక రింగ్ రోడ్డు లోనున్న వైఎస్ఆర్సిపి కార్యాలయంలో గురువారం భరత్ కుమార్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. నామినేషన్ ప్రక్రియ నుండి పార్టీ క్యాడర్ పార్టీ విజయం కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ వైస్ బోర్డు చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, ఎంపీపీ గొర్లి సూరిబాబు, జడ్పీ వైస్ చైర్మన్ బీసెట్టి సత్యవతమ్మ, మండల పార్టీ అధ్యక్షులు పెద్దిశెట్టి గోవిందా, వైస్ ఎంపీపీ వీల్లూరి సూర్య కుమారి శేఖర్, మండల ఉపాధ్యక్షులు నోట్ల శ్రీనివాసరావు, యువజన విభాగ కార్యదర్శి పల్లెల సాయి మరియు అనకాపల్లి మండల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్, నాయకులు, కార్యకర్తలు అభిమా నులు పాల్గొన్నారు.

# ఏపీలో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

**అమరావతి:** రాష్ట్రంలో 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు, 25 లోక్‌సభ స్థానాలకు గురువారం ఉ.11 గంటల నుంచి నామినేషన్ల పర్వం ప్రారంభమైంది.నాల్గవ దశ ఎన్నికల్లో భాగంగా మే 13న రాష్ట్రంలో జరిగే ఈ ఎన్నికలకు గురువారం కేంద్ర ఎన్నికల సంఘం గెజిట్ నోటిఫికేషన్ జారీచేయనుంది. అతి కీలకమైన ఈ కార్యక్రమానికి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తిచేసినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) ముఖేష్ కుమార్ మీనా ఒక ప్రకటనలో తెలిపారు.

పార్లమెంట్ స్థానాలకు పోటీచేసే అభ్యర్థులు ఆయా కలెక్టరేట్లలో.. అసెంబ్లీ స్థానాలకు పోటీచేసే అభ్యర్థులు ఆయా నియోజకవర్గాల ప్రధాన కేంద్రాల్లో ఎన్నికల కోడ్‌ను పాటిస్తూ నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంటుందన్నారు. నామినేషన్ల ప్రక్రియను పూర్తిగా రికార్డు చేసేందుకు నామినేషన్లు స్వీకరించే గదిలో అభ్యర్థులు ప్రవేశించే ద్వారాల వద్ద సీసీ కెమేరాలను ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు.

ఎన్నికల కోడ్ అమలులో భాగంగా అభ్యర్థుల ఊరేగింపులను, నామినేషన్ల దాఖలు ప్రక్రియను వీడియో రికార్డింగ్ చేస్తామన్నారు. వీటిని ఏప్రిల్ 26 వరకు పరిశీలించి, 29 వరకు ఉపసంహరణకు సమయమిస్తారు. మే 13న పోలింగ్ కాగా.. జూన్ 4 ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

**నగరిలో** గాలి భాను ప్రకాష్ నామినేషన్

నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ -జనసేన- బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ నామినేషన్ దాఖలు చేస్తారు.

**అన్నమయ్య**

రాజంపేటంలో అట్టహాంగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నామినేషన్

అసెంబ్లీ స్థానానికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అకేపాటి అమరనాథరెడ్డి

సబ్ కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ సమర్పించిన అమరనాథరెడ్డి

నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన కార్యకర్తలు, నాయకులు, అభిమానులు

**తిరుపతిజిల్లా** కిలివేటి సంజీవయ్య నామినేషన్ దాఖలు

సూళ్లూరుపేట రిటర్నింగ్ ఆఫీస్ కార్యాలయంలో మొదటి సెట్ నామినేషన్ దాఖలు చేసిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య

హాజరైన ఎన్డీసిసిబి బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, వైసీపీ నాయకుడు వేనాటి రామచంద్రారెడ్డి, కలికి మాధవరెడ్డి

**ఎన్టీఆర్ జిల్లా**




నామినేషన్ సమర్పించిన నల్లగట్ల స్వామిదాస్

తిరువూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించిన నల్లగట్ల స్వామిదాస్

కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జ్ పూనూరు గౌతమ్ రెడ్డి

**తిరుపతి జిల్లా:** శ్రీకాళహస్తిలో టీడీపీ అభ్యర్ది బొజ్జల సుధీర్ రెడ్డి, నగరిలో టీడీపీ అభ్యర్థి గాలి భాను ప్రకాష్‌లు స్దానిక ఎన్నికల అధికారి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.

నామినేషన్ దాఖలు చేసిన కొరముట్ల శ్రీనివాసులు

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులు నామినేషన్ దాఖలు చేశారు.

భర్త తరపున నామినేషన్ దాఖలు చేసిన పయ్యావుల హేమలత

**అనంతపురం జిల్లా:** ఉరవకొండలో టీడీపీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ తరపున ఒక్క సెట్ నామినేషన్ దాఖలు చేసిన పయ్యావుల కేశవ్ భార్య హేమలత.

భారీ ర్యాలీతో ఆదినారాయణ రెడ్డి నామినేషన్

**కడప జిల్లా:** జమ్మలమడుగు నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి చదిపిరాళ్ళ ఆదినారాయణ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. పట్టణంలో భారీ ర్యాలీతో కదిలి వెళ్లి నామినేషన్ వేశారు. ఒక సెట్ నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారికి అందజేశారు ఆదినారాయణ రెడ్డి.

తాడిపత్రిలో తండ్రి తరపున తనయుడు నామినేషన్ దాఖలు

**అనంతపురం:** తాడిపత్రిలో వైసీపీ అభ్యర్థిగా కేతిరెడ్డి పెద్దారెడ్డి తరపున ఒక్క సెట్ నామినేషన్ దాఖలు చేసిన ఆయన కుమారుడు హర్షవర్ధన్ రెడ్డి.

రాజమండ్రి టీడీపీ అభ్యర్థి ఆదిరెడ్డి వాసు నామినేషన్ దాఖలు

**తూర్పుగోదావరి జిల్లా:** రాజమండ్రి అసెంబ్లీ స్థానానికి టీడీపీ అభ్యర్థిగా ఆదిరెడ్డి వాసు నామినేషన్ దాఖలు చేశారు. భారీ ర్యాలీతో రాజమండ్రి మున్సిపల్ కార్యాలయానికి వచ్చి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ అందజేశారు. నామినేషన్ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరిజిల్లా**

కొవ్వూరులో ఆర్డిఓ ఆఫీస్ వద్ద 10 వేలమంది పార్టీ కార్యకర్తలు అభిమానులతో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు నామినేషన్ దాఖలు చేశారు

**నెల్లూరుజిల్లా**

నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి నామినేషన్ దాఖలు

కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి

**కర్నూలు జిల్లా**

నామినేషన్ వేసిన బుట్ట రేణుక

ఎమ్మిగనూరులో పెద్ద ఎత్తున ర్యాలీతో బయలుదేరి తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసిన వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బుట్ట రేణుక

పాల్గొన్న ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య, వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ రుద్ర గౌడ్

**వైఎస్ఆర్ జిల్లా**

నామినేషన్ వేసిన రఘురామి రెడ్డి

మైదుకూరు తహసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రఘురామి రెడ్డి పాల్గొన్న వైఎస్ అవినాష్ రెడ్డి , ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ తదితరులు

భూమన అభినయ్ రెడ్డి నామినేషన్ దాఖలు

**తిరుపతి** నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన భూమన అభినయ్ రెడ్డి

అభ్యర్థి భూమన అభినయ్ రెడ్డి వెంట మేయర్ డాక్టర్ శిరీషా, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, స్టాండింగ్ కమిటీ సభ్యుడు వెంకటేష్ తదితరులతో కలిసి నామినేషన్ దాఖలు

నామినేషన్ వేసిన పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి

**అన్నమయ్య జిల్లా** తంబళ్లపల్లిలో అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేసిన వైఎస్ఆర్సిపి అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి

నామినేషన్ దాఖలు చేసిన ఎం.సీ విజయనందరెడ్డి

**చిత్తూరులో** అటహాసంగా నామినేషన్ దాఖలు చేసిన వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఎం సి విజయనందరెడ్డి

పాల్గొన్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఎంపీ రెడ్డప్ప, చంద్రగిరి అసెంబ్లీ అభ్యర్థి మోహిత్ రెడ్డి తదితరులు

నామినేషన్ దాఖలు చేసిన కావలి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి

వైఎస్సార్‌సీపీ తరుపున కావలి ఎమ్మెల్యే అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు

# కొణతాలకు మద్దతుగా సంచార 'టీ' దుకాణం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణకు మద్దతుగా వినూత్న రీతిలో ప్రచారం ప్రారంభమైంది. సంచార ' టీ ' దుకాణాన్ని ఆయన అభిమానులు ప్రారంభించారు. గౌరీ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మాజీ అధ్యక్షుడు కర్రి మహాలక్ష్మి నాయుడు జనసేన నాయకులు తాడి రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ సంచార ' టీ ' దుకాణాన్ని బుధవారం రింగ్ రోడ్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో కొణతాల రామకృష్ణ ప్రారంభించారు. ఈ సంచార దుకాణం అనకాపల్లి పట్టణంలో మండలంలో పలు చోట్ల తిరుగుతూ జనసేన గ్లాసు గుర్తును విస్తృత ప్రచారం చేయాలనే సంకల్పంతో ' టీ ' ప్రియులకు ఉచితంగా గాజు గ్లాసులో టీ అందించి జనసేన గాజు గ్లాస్ గుర్తును ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రచారం నిమిత్తం ఏర్పాటు చేసినట్లు మహాలక్ష్మి నాయుడు తెలిపారు.గాజు గ్లాసులో ' టీ ' పంపిణీ చేస్తూ ప్రజలకు గుర్తు తోపాటు కొణతాలకు మద్దతును కూడగట్టడం జరుగుతుందని తెలిపారు. ముందుగా లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు బిశెట్టి బాబ్జి ' టీ ' ని కొణతాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నారపిన్ని చంద్రశేఖర్ ,అడపా నరసింహమూర్తి , చక్రవర్తి , జనసేన అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చోడవరం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి హామీ



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** రావికమతం మండలం మేజర్ పంచాయతీ కొత్తకోట గ్రామానికి చెందిన వైశ్య ప్రముఖులు స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి ఈరోజు కొత్తకోట గ్రామంలో శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ప్రభుత్వ పరంగా అందించడానికి తగు చర్యలు చేపట్టాలని ధర్మశ్రీ ని కోరారు. అందుకు స్పందించిన ధర్మశ్రీ కొత్తకోట పరిసర గ్రామాల్లో ఉన్న వైశ్యులు అందరూ కొద్ది రోజుల్లో ఒక వేదిక ఏర్పాటు చేసుకొని ఇందుకు అవసరమైన సంబంధిత విషయాలను, స్థల సేకరణ, ఆలయ నిర్మాణం, తదితర విషయాలను చర్చించుకోమని కోరారు.

ఎన్నికల అనంతరం వాసవి మాత ఆలయ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కొత్తకోట గ్రామ రెవెన్యూ పరిధిలో ఇప్పిస్తానని ఈ సందర్భంగా ధర్మశ్రీ వీరికి తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక వైశ్య ప్రతినిధులు కేదారిశెట్టి గున్నాజీ , రమేష్ , పెంటపాటి అశోక్ మరియు స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు గుమ్ముడు సత్యదేవ్ , శీలం గోవిందు , గ్రామ సర్పంచ్ కోన లోవరాజు , గ్రామ ఉపసర్పంచ్ పందల దేవ , ఎంపిటిసి ఫ్లోర్ లీడర్ పూడి దేవ ,మండల వైఎస్ఆర్సిపి బీసీ సెల్ అధ్యక్షులు బేతా పాండు, తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా పశ్చిమ లో ఆడారి ఆనంద్ ఎన్నికల ప్రచారం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పశ్చిమ నియోజకవర్గంలో ఆడారి ఆనంద్ కుమార్ విజయానికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, మద్దతు తెలియజేయాలని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ సతీమణి ఆడారి మాలతి విజ్ఞప్తి చేశారు విశాఖ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మి, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ కు మద్దతుగా ఎన్నికల ప్రచార కార్యక్రమం 56 వ వార్డులో జరిగింది. ఆ వార్డు ఇంచార్జి ఆడారి శ్రీను ఆధ్వర్యంలో ఆడారి మాలతి, సహ పరిశీలకులు పేడాడ రమణి కుమారి తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం 56 వ వార్డు ప్రాంతం గౌరీ నగర్ , గోకుల్ నగర్ లో ఇంటింట ప్రచారం చేసారు. ఈమేరకు ప్రజలుతో కొంతసేపు ముచ్చటించారు.

**పారిశ్రామిక ప్రాంత అభివృద్ధికి పాటుపడతా**

పశ్చిమ నియోజకవర్గం పరిధిలో ఉన్న పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి కి పాటుపడతానని ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ స్పష్టం చేశారు. 58 వ వార్డు శ్రీహరిపురం లోని వార్డు కార్పొరేటర్ గులిగిందల లావణ్య, బూత్ కన్వీనర్ గొందేసి పెద సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలోని పలు వార్డుల్లో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించినట్టు గుర్తు చేశారు. ఎమ్మెల్యే కాకముందే, అభివృద్ధి చేసిన తనకు శాసన సభ్యుడిగా ఎన్నుకుంటే ఎంతో అభివృద్ధి చేపడతానని చెప్పారు. సొంత నిధులతో పెన్షన్ లు, పేద విద్యార్థుల కు చదువు నిమిత్తం ఆర్థిక సహాయం, అలాగే నిరుపేదలకు వైద్య సాయం అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలంతా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, తనకు మద్దతు తెలపాలని కోరారు.

**వైసీపీ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల్లో ఆనందం**



**యలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ రమా కుమారి**

అన్నివర్గాల భవిష్యత్ బాగుండాలంటే వైసీపీ అధికారంలోకి రావాలని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ సోదరి, యలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమా కుమారి అన్నారు. ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి కి ఓటు వేస్తే తమ పిల్లల భవిష్యత్తు బాగుంటుందని, చంద్రబాబుకు ఓటు వేస్తే అమరావతిలో ఉన్న చౌదరీలు పరిస్థితి బాగుంటుందని పశ్చిమ ప్రజలు చెబుతున్నారని తెలిపారు. జీవీఎంసీ 59 వ వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ సోదరి పిల్లా రమా కుమారి పాల్గొన్నారు. వార్డు ఎన్నికల ప్రచారంలో లక్ష్మీ నగర్ ,ఎన్జీవో కాలనీ ప్రజలు రమా కుమారికి ఘన స్వాగతం పలికారు. మహిళలకు రమాకుమారి కరపత్రాల అందజేసి తమ అమూల్యమైన ఓటు ముద్రను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆనంద్ కుమార్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. ఆనంద్ కుమార్ మాట ఇస్తే తప్పనిసరిగా ఆ పని పూర్తి అయ్యేవరకు నిద్ర పోరని ఆనంద్ కుమార్ ఎమ్మెల్యే అయితే నియోజకవర్గం తో పాటు 59వ వార్డు ను ఎంతగానో అభివృద్ధి చెందుతుందన్నారు.

# రైళ్ల రద్దు, షార్ట్-టెర్మినేషన్/షార్ట్-ఆరిజినేషన్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వాల్తేర్ డివిజన్‌లోని కోరాపుట్-రాయగడ లైన్‌లోని టికిరి-సింగారం-లక్ష్మీపూర్ రోడ్డు మధ్య డబుల్ లైన్‌ను ప్రారంభించేందుకు సంబంధించి ప్రీ-నాన్-ఇంటర్‌లాక్ & నాన్-ఇంటర్‌లాక్ పనుల సమయంలో.

**రద్దు:**

1. 29.04.2024, 03.05.2024 & 06.05.2024 తేదీలలో విశాఖపట్నం నుండి బయలుదేరే రైలు నం.18512 విశాఖపట్నం-కోరాపుట్ బై-వీక్లీ ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడుతుంది
2. 30.04.2024, 04.05.2024 & 07.05.2024 తేదీలలో కోరాపుట్ నుండి బయలుదేరే రైలు నెం.18511 కోరాపుట్ - విశాఖపట్నం బై-వీక్లీ ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడుతుంది
3. 28.04.2024 నుండి 08.05.2024 వరకు విశాఖపట్నం నుండి బయలుదేరే రైలు నం. 08546 విశాఖపట్నం - కోరాపుట్ ప్యాసింజర్ రద్దు చేయబడుతుంది.
4. 28.04.2024 నుండి 09.05.2024 వరకు కోరాపుట్ నుండి బయలుదేరే రైలు నెం. 08545 కోరాపుట్ - విశాఖపట్నం ప్యాసింజర్ రద్దు చేయబడుతుంది.

**షార్ట్-టెర్మినేషన్/షార్ట్-ఆరిజినేషన్:**

1. 27.04.2024 నుండి 07.05.2024 వరకు రూర్కెలా నుండి బయలుదేరే రైలు నెం.18107 రూర్కెలా - జగదల్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రాయగడ వద్ద షార్ట్ టర్మినేట్ చేయబడుతుంది.
2. రైలు నెం.18108 జగదల్‌పూర్-రూర్కెలా ఎక్స్‌ప్రెస్ జగ్దల్‌పూర్‌కు బదులుగా రాయగడ నుండి 28.04.2024 నుండి 08.05.2024 వరకు బయలుదేరుతుంది.
3. 26.04.2024 నుండి 06.05.2024 వరకు హౌరా నుండి బయలుదేరే రైలు నెం.18005 హౌరా - జగదల్‌పూర్ ఎక్స్‌ప్రెస్ టిట్లాగఢ్‌లో స్వల్పంగా ముగించబడుతుంది.
4. రైలు నెం.18006 జగదల్‌పూర్ - హౌరా ఎక్స్‌ప్రెస్ 28.04.2024 నుండి 08.05.2024 వరకు జగదల్‌పూర్‌కు బదులుగా టిట్లాగఢ్ నుండి ప్రారంభమవుతుంది.

**రైలు రీషెడ్యూలింగ్:**

1. రైలు నెం. 18006 జగ్దల్‌పూర్-హౌరా సామలేశ్వరి ఎక్స్‌ప్రెస్ 20.04.2024న టిట్లాగఢ్‌లో ఒక గంటకు రీషెడ్యూల్ చేయబడుతుంది.

ప్రజలు మార్పులను గమనించి తదనుగుణంగా వ్యవహరించాలని అభ్యర్థించారు.

# పరవాడలో ఎమ్మెల్యేకు ఎదురు దెబ్బ...



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా మేజర్ పంచాయితీ పరవాడ లో వైసీపీ ఎమ్మెల్యే కి కోలుకోలేని దెబ్బ తగిలింది. పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు వారి అనుచరులు భారీ సంఖ్యలో పెందుర్తి అసెంబ్లీ జనసేన, టీడీపీ, బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు సమక్షంలో గురువారం జనసేన తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ రమేష్ బాబు కండువా కప్పి సాధరంగా పార్టీ లోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు నా జీవితంలో గుర్తుండిపోయే రోజు, నాకు అత్యంత ఆప్తుడు, నేను అన్నా అని పిలుచుకునే నాయకుడు అప్పల నాయుడు పార్టీలో చేరడం నాకు కొండంత బలం అని అన్నారు. అప్పల నాయుడు నాకు తెలిపిన ప్రధాన సమస్యల్లో పరవాడ పరిసర ప్రాంతాలలో, చెరువుల్లో ఫార్మా కాలుష్యం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను ఎమ్మెల్యేగా గెలిచి తప్పక తీరుస్తానని తెలిపారు. వచ్చే నెల 13వ తారీఖున జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మీరందరూ ఉమ్మడి పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీ మారిన వారిలో పెద్ద చెరువు ఆయకట్టు దారుల సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీను, వార్డు సభ్యులు సిరిపురపు చిట్టమ్మ నాయుడు, గండి ఈశ్వరరావు, గెడ్డం లక్ష్మి రామారావు, సిరిపురపు రాజేష్, పాల సంఘం మాజీ అధ్యక్షులు కూండ్రపు చినబాబు, మాజీ వార్డు సభ్యులు రెడ్డి ఎర్నాయుడు, బండారు సత్యం, సీనియర్ నాయకులు గండి గోవింద, చీపురుపల్లి సన్యాసిరావు, చిరికి అప్పారావు, వేచలపు సత్యం, రాజన సత్యం, సిరిపురపు అయ్యబాబు బండారు రాజు, చుక్క గోపి, బొడ్డు కోటిబాబు, పైల సురేష్, పైల శ్రీను, పైల జోగినాయుడు లతో పాటు సుమారు 500 మంది సిరిపురపు అప్పలనాయుడు అనుచరులు జనసేన పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి సిఎం రమేష్ సోదరుడు శ్రీనివాస్ నాయుడు, మాజీ జడ్పీటీసీ పైల జగన్నాథరావు, తాణం సర్పంచ్ కన్నూరు వెంకటరమణ, ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల ముత్యాలు, బొద్దపువాని పాలెం సర్పంచ్ బొద్దపు శ్రీనివాస్ కాసులు, రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, జనసేన నాయకులు బుగిడి రామ గోవింద్, బొద్దపు అయ్యబాబు, చుక్క నాగు, పెద్దిశెట్టి రామారావు, పెదిశెట్టి సత్యారావు, టీడీపీ నాయకులు పైల రామచంద్ర రావు, బోండా తాతారావు, బీజేపీ నాయకులు గండి నమోబాబు, కూండ్రపు సోమునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి త్రాగు నీరు ఇవ్వటమే మా లక్ష్యం



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలంలో మేజర్ పంచాయతీ కొత్తకోట గ్రామం లొ చోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే కరణం ధర్మ శ్రీ కృషి తో ఇటీవలే కొత్తకోట గ్రామం లొ ప్రతి ఇంటికి కొళాయి ద్వారా మంచి త్రాగు నీరు అందించాలనే లక్ష్యం తో జల జీవన్ మిషన్ ద్వారా సుమారు 7.30 కోట్లు రూపాయలు నిధులు తో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా మంచినీరు అందించే పథకాన్ని ప్రారంభించిన విషయం అందరికీ తెలిసిందే. అయితే కొన్ని ప్రాంతాల్లో సాంకేత కారణాలవల్ల ఇప్పటికీ కూడా పూర్తిస్థాయిలో నీరు అందని ప్రాంతాలు కొన్ని ఉన్నాయి. ఆ ప్రాంతాలు గుర్తించి యుద్ధ ప్రాతిపదిక మీద సంబంధిత పనులు చేపట్టడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు బ్రాహ్మణ వీధి, విశ్వబ్రాహ్మణుల వీధి, కొన్ని ప్రాంతాల నందు ఈరోజు పూర్తిస్థాయిలో కుళాయిల ద్వారా మంచినీరు అందించడం జరిగింది. నీరు సరఫరా సరిగ్గా లేని మిగతా ప్రాంతాలకు కూడా వీలైనంత తొందరగా పూర్తి స్థాయిలో నీరు వచ్చే విధంగా చర్యలు ఇప్పటికే చేపడం జరిగిందని తెలిపారు.ఇంతవరకు కూడా ఒక చుక్క రాని దాదాపు మూడు 370 కుళాయిలు ఈరోజు సంపూర్ణంగా సమృద్ధిగా నీరు రావడంతో గ్రామ మహిళలు ధర్మశ్రీ కు ప్రత్యేక శ్రద్ధ వహించినటువంటి శీలం గోవింద కు పంచాయతీ ప్రెసిడెంట్ కోన లోవరాజు ఉప సర్పంచ్ పందల దేవా కు అలాగే వాటర్ సప్లై చేసే ధర్మరాజు మరియు లక్ష్మి నారాయణ కు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు.


Sugar Free Fitearly | నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రొటీన్, వే ప్రొటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ఠ వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరిక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించు కోబడిన ఉపాహారం



ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి

ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179

ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED HEALTH AND HAPPINESS

Compli

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

# మళ్ళీ అధికారంలోకి వచ్చిన వెంటనే విశాఖలోనే ప్రమాణ స్వీకారం!



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రజాదీవెనతో మళ్ళీ అధికారంలోకి వచ్చిన వెంటనే విశాఖలోనే ప్రమాణ స్వీకారం చేసి ఇక్కడి నుంచే పాలన ప్రారంభిస్తామని సిఎం జగన్ మోహన్ రెడ్డి ప్రకటించారని, మాట తప్పని వ్యక్తి మన సిఎం అని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం లాసన్స్ బే కాలని వైసిపి ఎంపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సహజ వనరులు సంస్కృతి, సంప్రదాయాల కు తోడ్పాటు నందిస్తూ పరిపాలన సాగుతుందన్నారు. టిడిపి అధికారంలో వున్నప్పుడు అమరావతి పేరిట చేసిన దోపిడీ అందరికీ తెలిసిందే నన్నారు. గతంలో జరిగిన పెట్టుబడుల సదస్సు ద్వారా ఆరు లక్షల మందికి ఉపాధి కలుగుతుందన్నారు. ముంబాయి, చెన్నై, హైదరాబాద్ తరహాలో విశాఖను అభివృద్ధి చేస్తామన్నారు. శ్రీకాకుళం జిల్లాలో పోర్టు ఏర్పాటు చేసే ప్రతిపాదన వుందన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు, మూలపేట హార్బర్, భీమిలి ఫిషింగ్ హార్బర్ వంటి పలు పనులు పురోగతిలో వున్నాయన్నారు. వైఎస్ఆర్ హయాంలో ఐటీ రంగం అభివృద్ధి చెందిందన్నారు. కొన్ని పత్రికలు పైశాచిక ఆనందం పొందేలా జగన్ మీద అవాస్తవాలు రాస్తున్నాయని మండిపడ్డారు. పేరెంట్స్ కమిటీ సమావేశాలను కూడా కొందరు తప్పు పట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ఉత్తరాంధ్రకు సీ ఏం కార్యనిర్వహక రాజధాని ఇస్తామని చెప్పారని, అది త్వరలో వాస్తవ రూపం దాలుస్తుందన్నారు. దీనికి కూటమి మద్దతు ఇస్తుందా లేదా అని ప్రశ్నించారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా పని చేస్తున్నామన్నారు. చంద్ర బాబు నాయుడు అంటే మోసం దగాకు నిదర్శనం అని ఎద్దేవా చేశారు. హెూదా, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ మీద ప్రజలకు సమాధానం చెప్పలేక ప్రధాని మోడీ ప్రచారానికి రాక పోవచ్చన్నారు. కొన్ని అనివార్య కారణాల చేత ఉద్యోగుల సిపిఎస్ రద్దు, మద్య నిషేధం హామీలు చేయలేక పోయామన్నారు. వైసిపి విశాఖ ఎం పి అభ్యర్థి ఝాన్సి ఈ నెల 22వ తేదీన నామినేషన్ వేస్తారని తెలిపారు. తాను ఈనెల 19వ తేదీన చీపురుపల్లిలో నామినేషన్ వేస్తానన్నారు. తన రాజకీయ జీవితంలో ఒక్క కేసు కూడా నమోదు కాలేదన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో జిల్లా వైసిపి అధ్యక్షుడు కోలా గురువులు కూడా పాల్గొన్నారు.

# యువకుడిని కాపాడిన జివిఎంసి లైఫ్ గార్డులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలో ఆర్కే బీచ్ ప్రాంతంలో అలల తాకిడికి మునిగిపోతున్న యువకుడను గమనించిన జీవీఎంసీ లైఫ్ గార్డులు రక్షించి ప్రాణాలు కాపాడరని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

జోన్-3 పరిధిలో గల ఆర్కే బీచ్ ప్రాంతంలో తన స్నేహితులతో కలిసి గురువారం సముద్రంలో స్నానాలకు వెళ్ళి అలల తాకిడికి మునిగిపోతున్నందున కోలకతాకు చెందిన కుశాల్ (24) అనే యువకుడను.., నిత్యం నిఘాలో వుంటూ విధులు నిర్వహిస్తున్న జీవీఎంసీ లైఫ్ గార్డులు ఎం.నవీన్, కెపిఎస్ .శ్రీనివాస్, జె.హర్షిత్, టి.కళ్యాణ్ లు రక్షించి ప్రాణాలు కాపాడరని కమీషనరు తెలిపారు.

విశాఖ నగర పరిధిలో గల బీచ్ లలో లైప్ గార్డులను నిత్యం నిఘాలో వుంచి ప్రజల ప్రాణాలకు జివిఎంసి రక్షణ కల్పిస్తుందన్నారు. విశాఖ నగరానికి విచ్చేస్తున్న పర్యాటకులు, సందర్శకులు విశాఖ నగర సుందర తీరాలను, ఆహ్లాదకరమైన వాతావరణాన్నిఆస్వాదించాలని, సముద్ర తీరం ప్రాంత బీచ్ లలోనికి వెళ్ళి ప్రాణాలను పోగొట్టుకోరాదని కమీషనరు అన్నారు.

# 24న కూటమి అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ నామినేషన్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి పార్లమెంట్ కు కూటమి బలపరిచిన బీజేపీ ఎంపీ అభ్యర్థి సిఎం రమేష్ ఈ నెల 24వ తేదీన నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. నామినేషన్ కు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని రమేశ్ ఓటర్లకు విజ్ఞప్తి చేసారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా త్వరలో ప్రధాని నరేంద్ర మోడి అనకాపల్లి రానున్నారని తెలిపారు.

అన్ని వనరులు ఉన్న అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గంలో యువతకు ఉపాధి కల్పించేందుకు పరిశ్రమలు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. పార్లమెంట్ నియోజకవర్గం లో యువత అధిక సంఖ్యలో ఉన్నారని వారి ఉపాధి కల్పన కోసం ఇథనాల్, హైడ్రోజన్ కర్మాగారాలను వంటి కర్మ గారాలు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇస్తుందన్నారు. యువతకు ఉద్యోగ కల్పన ధ్యేయంగా పనిచేస్తానన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై దృష్టి సారించి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో బిజెపి నేత పరుచూరి భాస్కరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో సత్సంబంధాలు గల సమర్థవంతు డైన నాయకుడు సీఎం రమేష్ అని అన్నారు. ఆయనకు పార్లమెంట్ అభ్యర్థిగా విజయాన్ని చేకూరిస్తే కేంద్రమంత్రి కావడం ఖాయమని, అనకాపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, రాష్ట్ర నాయుకులు ఈ శ్రీరాంమూర్తి, ఎం.కొండబాబు పాల్గొన్నారు.

# కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా 'సుందరపు' నామినేషన్





**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** నియోజకవర్గ కేంద్రమైన యలమంచిలి పట్టణంలో గురువారం నాడు ఎక్కడ చూసినా అధిక సంఖ్యలో బిజెపి, టీడీపీ, జనసేన పార్టీల జెండాలు, హెూరు మంటూ బైక్ ల హారన్ల మోతతో జై జనసేన... జై సుందరపు అంటూ నినాదాలు వినిపించాయి. యలమంచిలి నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే అభ్యర్థిగా బిజెపి, టీడీపీ, జనసేన పార్టీల ఎన్డీయే కూటమి తరపున బలపరిచిన జనసేన పార్టీ నుంచి సుందరపు విజయ్ కుమార్ గురువారం ఉదయం నామినేషన్ వేశారు. ఉదయం తమ నివాసం నుంచి కుటుంబ సభ్యులతో బయల్దేరిన ఆయన రాంబిల్లి మండలం మామిడివాడ కొత్తూరులో తమ ఇంటి ఇలవేల్పు గుమ్మళ్లమ్మలు అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మునగపాక, అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల బీజేపీ, టిడిపి,జనసేన నాయకులతో యలమంచిలి బైపాస్ కి చేరుకున్న ఆయనకు జిల్లా సంయుక్త కార్యదర్శి కొఠారు నరేష్, యలమంచిలి పట్టణ అధ్యక్షులు బొద్దపు శ్రీను, సీనియర్ నాయకులు గుర్రాల శేఖర్, నియోజకవర్గ కోర్ కమిటీ సభ్యులు పల్లా సత్యనారాయణ తదితరులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుండి యలమంచిలి ఆర్టీసి కాంప్లెక్స్ అవుట్ గేట్ వద్ద వరకు సుమారు 7 నుంచి 10వేల మంది కార్యకర్తలతో ఊరేగింపుగా వచ్చారు.ఎన్నికల నిబంధనల మేరకు కాలినడకన వచ్చి తాశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలు సమర్పించారు. పరవాడ డి.ఎస్.పి సత్యనారాయణ పర్యవేక్షణలో యలమంచిలి, రాంబిల్లి, అచ్యుతాపురం సిఐలు గఫూర్, లక్ష్మణరావు, బుచ్చిరాజులు,పట్టణ ఎస్సై ఆధ్వర్యంలో నాలుగు మండలాల పోలీసులుతో బందోబస్తు ఏర్పాటు చేసి కార్యకర్తలను నిలుపుదల చేశారు. కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్, తెలుగుదేశం మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు, పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు బుద్దా నాగ జగదీష్, టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి చైర్మన్ లాలం భవాని,బిజెపి పప్పు ఈశ్వరరావు, నక్కా శివశంకర్, ఉత్తరాంధ్ర జనసేన పార్టీ సమన్వయ ప్రతినిధి సుందరపు సతీష్, సుందరపు రవి, టిడిపి పట్టణ అధ్యక్షులు గొర్లె నానాజీ, మునగపాక, అచ్చుతాపురం, రాంబిల్లి, యలమంచిలి మండలాలకు చెందిన మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

# ఓ ఇంట్లో పోలీసులు తనిఖీలు



ప్రజంట్ దేశవ్యాప్తంగా ఎన్నికల సీజన్ నడుస్తోంది. అధికారులు.. వాహనాలను మాత్రమే కాదు. చెట్టు, పుట్ట, రాయి, రప్పా ఏదీ వదలడం లేదు. ఎన్నికల్లో డబ్బుతో పాటు మాదక ద్రవ్యాలు, ఇతర తాయిలాల ప్రభావాన్ని నిరోధించేందుకు శక్తికి మించి పని చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఏపీలో చేపట్టిన తనిఖీల్లో.. ప్రకాశం జిల్లాలో అక్రమంగా పెద్ద ఎత్తున నిల్వ ఉంచిన లిక్కర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దర్శి నియోజకవర్గం ముండ్లమూరులోని గవర్నమెంట్ మద్యం షాపు నుంచి కారులోకి మద్యం కేసులు డంప్ చేస్తుండగా.. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడి చేసి 20 కేసులను పట్టుకున్నారు. కారు డ్రైవర్ శ్రీరామ్ కొండయ్యను అదుపులోకి తీసుకొని విచారించగా.. మండలంలోని పెదఉల్లగల్లు పంచాయతీ పరిధిలోని లక్ష్మీనగర్‌కు తీసుకెళ్తున్నట్లు చెప్పాడు. ఆ ప్రాంతంలో నివాసం ఉండే ఈరంరెడ్డి మాలకొండారెడ్డి ఇంట్లో తనిఖీ చేయగా 223 లిక్కర్ కేసులు బయటపడ్డాయి.

ముండ్లమూరు, పెదఉల్లగల్లు, మారెళ్ల గ్రామాల్లోని గవర్నమెంట్ లిక్కర్ షాపుల నుంచి ఈ మద్యాన్ని నిందితులు సేకరించారు. ఈ స్కెచ్‌కు సూత్రధారిగా భావిస్తున్న మేడం రమణారెడ్డి, లిక్కర్ నిల్వ చేసిన మాలకొండారెడ్డి, మద్యం రవాణా చేసేందుకు యత్నించిన డ్రైవర్ కొండయ్య, వీరికి సహకరించిన చిన్నబాల అనే వ్యక్తి, మూడు షాపుల్లో పనిచేస్తున్న సూపర్‌వైజర్లు గండి జక్రయ్య, షేక్ అంజిబాబు, గోపిరెడ్డి వెంకటరెడ్డిలతో పాటు ఆరుగురు సేల్స్‌మన్‌పై కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్‌సునీల్ వెల్లడించారు. రమణారెడ్డి, అంజిబాబులు తప్ప మిగిలిన వారిని అరెస్టు చేశామన్నారు. 11,825 లిక్కర్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నామని, వాటి విలువ రూ.20.63 లక్షలు ఉంటుందని అధికారులు వివరించారు.

ప్రభుత్వం అక్రమ నిల్వ, సరఫరాపై సీరియస్‌గా ఉందని.. పైగా ఎన్నికల సీజన్ నడుస్తుందని ఎవరు తప్పుడు పనులు చేసినా కఠిన సెక్షన్లు పెట్టి లోపల వేస్తామని పోలీసులు హెచ్చరిస్తున్నారు.






# డేటా లింక్ బ్రిడ్జి టెక్నాలజీకి పేటెంట్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగ ఆచార్యులు డి. లలిత భాస్కరి, పరిశోధకులు డాక్టర్ ఎస్ కె ఏ మనోజ్ లకు ఇండియన్ పేటెంట్ ఆఫీస్ పేటెంట్ మంజూరు చేసింది. డేటా లింక్ బ్రిడ్జి టెక్నాల పై మీరు చేసిన అధ్యయనానికి ఈ పేటెంట్ లభించింది. ఈ సందర్భంగా ఏ. యూ విసి ఆచార్య పివిజిడి ప్రసాద్ రెడ్డి తన కార్యాలయంలో ఆచార్య లలిత భాస్కరి నీ అభినందించారు. క్రిప్టోగ్రఫీ టెక్నాలజీ ఆధారంగా అభివృద్ధి చేసిన ఈ నూతన సాంకేతికతలను ఉపయోగించి అత్యంత సురక్షితమైన విధానాన్ని తీర్చిదిద్దిన అంశానికి పేటెంట్ లభించింది. మనం పంపించే కోడ్ ను డీ కొడ్ చేయడం దుర్లభమైన అంశం. ఈ నూతన అంశం అభివృద్ధి చేసి చేసిన విధానానికి పేటెంట్ లభించింది. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం జేమ్స్ స్టీఫెన్, డి పి ఐ ఐ టి ఐ పి ఆర్ చైర్ ప్రొఫెసర్ హెచ్. పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676